News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక


Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :112 | ఖమ్మం | ఆదివారం, జూన్ 8, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## రేవంత్ కేబినెట్ విస్తరణకు రంగం సిద్ధం!...
# అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్

- తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి ఆమోదం
- నేడు కేబినెట్ విస్తరణ జరిగే సూచనలు
- కొత్తగా ముగ్గురు లేదా నలుగురికి మంత్రి పదవులు దక్కే అవకాశం



తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఆమోదం తెలిపింది. దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వంలో త్వరలోనే కొత్త మంత్రులు చేరే అవకాశం ఉంది. విస్తరణ ప్రక్రియ రేపు జరిగే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తగా ముగ్గురు నుంచి నలుగురు సభ్యులకు స్థానం కల్పించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మంత్రి పదవుల కేటాయింపుపై పార్టీలో అంతర్గత కసరత్తు వేగవంతమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంపై సీనియర్ నాయకులతో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. అధిష్ఠానం నుంచి సూత్రప్రాయంగా అనుమతి లభించడంతో, మంత్రివర్గంలోకి ఎవరిని తీసుకోవాలనే దానిపై ముఖ్యమంత్రి తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మంత్రివర్గ విస్తరణకు పార్టీ అధిష్ఠానం ఆమోదం తెలపడంతో ఆశావహులు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

## అక్రమ నిర్మాణాలపై ఎవరైనా
# ఫిర్యాదు చేయొచ్చు
### తీర్పు వెలువరించిన హైకోర్టు



అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేయడానికి వాటి బాధితులే కానవసరం లేదని.. అపరిచితులైనా.. లేదా రోడ్డుపై వెళుతున్న ఏ వ్యక్తి అయినా ఫిర్యాదు చేయవచ్చని హైకోర్టు ఇటీవల వెలువరించిన తీర్పులో

వివరాలు 2లో..

## ప్రాజెక్టు డిజైన్ పూర్తిగా కేసీఆర్ వ్యక్తిగత నిర్ణయం



- కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- ఈటల రాజేందర్, హరీశ్ రావులకు డిజైన్ చర్చల్లో ప్రమేయం లేదని స్పష్టం
- చేవెళ్లకు నీళ్లిస్తామన్న కాంగ్రెస్ మాట నిలబెట్టుకోలేదని విమర్శ
- నిజం మాట్లాడినందుకే ఈటలను కేసీఆర్ పార్టీ నుంచి పంపించారని వ్యాఖ్య

కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ రూపకల్పన బాధ్యత పూర్తిగా నాటి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని, ఈ విషయంలో మంత్రిగా పనిచేసిన ఈటల రాజేందర్‌కు ఎలాంటి ప్రమేయం లేదని బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రాజెక్టు డిజైన్‌పై జరిగిన చర్చల్లో హరీశ్ రావు గానీ, ఈటల రాజేందర్ గానీ పాల్గొనలేదని ఆయన తెలిపారు. తాను ఈటల రాజేందర్‌కు మద్దతు ఇవ్వడానికి రాలేదని, కేవలం వాస్తవాలు చెప్పడానికే వచ్చానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఈటల రాజేందర్... కేసీఆర్‌కు అనుకూలంగా మాట్లాడుతున్నారంటూ

## ‘మీ అంతు చూస్తా’..
### మేయర్ గద్వాల విజయలక్ష్మికి అర్ధరాత్రి ఫోన్‌లో వేధింపులు



హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) మేయర్ గద్వాల విజయలక్ష్మికి ఫోన్‌లో వేధింపులు కలకలం రేపాయి. అర్ధరాత్రి మేయర్‌కు ఫోన్లు చేస్తూ బెదిరింపులకు పాల్పడ్డాడు ఓ అగంతకుడు. మేయర్ విజయలక్ష్మీతో పాటు ఆమె తండ్రి కే కేశవరావు అంతు చూస్తానంటూ అర్ధరాత్రి ఫోన్ కాల్స్‌తో పాటు వాయిస్ మెసేజ్ పంపి బెదిరింపులకు

వివరాలు 2లో..

## డ్వాక్రా మహిళల కోసం ‘ఎన్టీఆర్
# విద్యా సంకల్పం’

- ఏపీలో కూటమి సర్కారు మరో కొత్త పథకం
- స్త్రీనిధి నుంచి 4% వడ్డీకి రూ.లక్ష రుణం
- ఏడాదికి రూ.200 కోట్లతో ప్రతిపాదనలు
- పిల్లల చదువులకు భరోసా కల్పించే నిర్ణయం



ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం మరో కొత్త సంక్షేమ పథకం తీసుకురానుంది. డ్వాక్రా మహిళల పిల్లల కోసం ‘ఎన్టీఆర్ విద్యా సంకల్పం’ పేరుతో తక్కువ వడ్డీకి విద్యారుణం అందించనుంది. స్త్రీనిధి నుంచి కేవలం 4 శాతం వడ్డీతో రూ.లక్ష రుణం అందించేందుకు

వివరాలు 2లో..

## ఏడు రోజుల్లో కోటి మందికి పైగా రేషన్ సరఫరా

- 72 శాతం మంది లబ్ధిదారులకు విజయవంతంగా పంపిణీ చేశామన్న మంత్రి
- రాష్ట్ర ప్రజా పంపిణీ చరిత్రలో గొప్ప మైలురాయిగా పేర్కొన్న నాదెండ్ల
- వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఇంటి వద్దకే సరుకులు అందించే సేవ
- ఇప్పటివరకు 11,05,439 మందికి ఈ విధంగా పంపిణీ చేసినట్లు వెల్లడి



రాష్ట్ర ప్రజా పంపిణీ చరిత్రలో ఒక గొప్ప మైలురాయిగా ఏడు రోజుల్లో కోటి మందికి పైగా రేషన్ సరుకులు అందించడం గర్వకారణమని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల మరియు వినియోగదారుల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన పౌర సరఫరా విధానంలో భాగంగా జూన్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా 29,796 చౌక ధరల దుకాణాల ద్వారా 1,46,21,232 మంది రేషన్ కార్డుదారులకు సరుకుల పంపిణీ ప్రారంభమైంది. ఈ ఏడు రోజుల వ్యవధిలో 1,05,27,767 మంది కార్డుదారులకు

వివరాలు 2లో..

## మేడిగడ్డ నుంచి ఐదేళ్లలో ఎత్తిపోసింది 162 టీఎంసీలే



- 22 లక్షల ఎకరాలకు నీరు ఎట్లా ఇచ్చారో చెప్పాలి
- మీ నిర్ణయాలతో రాష్ట్రంపై శాశ్వతంగా ఆర్థికభారం
- కేసీఆర్, హరీశ్‌రావులపై ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ధ్వజం

‘కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ బ్యారేజీ నుంచి ఐదేళ్లలో ఎత్తిపోసిన నీళు 162 టీఎంసీలు. వరదలు వచ్చిన సమయంలో వీటిలో సముద్రంలోకి వదిలింది 63 టీఎంసీలు. మిగిలిన 99 టీఎంసీలతో 22 లక్షల ఎకరాలకు నీళ్లు ఎట్లా ఇచ్చారో చెప్పాలి’ అని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి భారాస నేత హరీశ్‌రావును ప్రశ్నించారు. కాళేశ్వరంపై హరీశ్ అవాస్తవ ప్రచారం చేశారంటూ మండిపడ్డారు. భారాస చేసిన ప్రచారానికి అంశాల వారీగా సమాధానం ఇస్తూ శనివారం ప్రకటన విడుదల చేశారు. “కాళేశ్వరం ప్రాజెక్టుకు మేడిగడ్డ గుండెకాయ అని చెప్పింది మీరే. ఆ బ్యారేజీ నుంచి ఎత్తిపోసిన నీటినే కాళేశ్వరం నీటిగా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. 2019లో ఆ బ్యారేజీ నిర్మాణం పూర్తయితే..

వివరాలు 2లో..

# రాజధానిలో 65 వేల కొత్త ఆటోలు

- ఎలక్ట్రిక్, సీఎన్జీ, ఎల్పీజీతో నడిచే వాటికే అనుమతి
- ఔటర్ రింగ్ రోడ్డు లోపల తిరిగేలా పర్మిట్లు
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- వేల కుటుంబాలకు ఉపాధి లభిస్తుంది: మంత్రి పొన్నం



జనాభా పెరుగుదలకు అనుగుణంగా ఆటోల సంఖ్యను పెంచేందుకు అనుమతిస్తున్నట్లు రవాణాశాఖ పేర్కొంది. కాలుష్య సమస్య నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో కొత్త ఆటోలకు అనుమతులు ఇవ్వట్లేదు. అయితే నగరంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభా, రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చివెళ్లే ప్రజలతో ఆటోలకు డిమాండ్ పెరిగింది. ఈ పరిస్థితుల్లో కొత్త ఆటోలకు పర్మిట్ల జారీకి అనుమతివ్వాల్సిందిగా రవాణాశాఖ కమిషనర్ ఫిబ్రవరిలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. పరిశీలించిన ప్రభుత్వం 65 వేల కొత్త ఆటోలకు అనుమతిస్తూ నిర్ణయం తీసుకుంది. వాటికి రవాణాశాఖ పర్మిట్లు జారీ చేయనుంది. అయితే కొత్తగా వచ్చే ఆటోలను హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతం

వివరాలు 2లో..

## ఏపీ సచివాలయంలో ఉద్యోగాలంటూ ఘరానా మోసం




- సెక్రటేరియట్‌లో ఉద్యోగాలంటూ నిరుద్యోగుల నుంచి రూ.53 లక్షల వసూలు
- ఏడుగురు యువకులకు నకిలీ అపాయింట్‌మెంట్ పత్రాలు అందజేత
- విజయనగరంలో నలుగురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు
- ముఠా నుంచి రూ.6 లక్షల నగదు స్వాధీనం, పరారీలో మరికొందరు
- ఫేస్‌బుక్ ద్వారా మోసానికి పాల్పడిన కీలక సూత్రధారి
- హైదరాబాద్ కేంద్రంగా నకిలీ ఐడీ కార్డులు, పత్రాల తయారీ

వివరాలు 2లో..

## సబ్‌కమిటీ కంటే ముందే
# మేడిగడ్డకు అనుమతి

- ఆ కమిటీ కాళేశ్వరం కోసం వేసింది కాదు..
- అసలు ప్రాజెక్టే మంత్రివర్గం ఆమోదం పొందలేదు..
- జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు ఈటల చెప్పినవి అబద్ధాలు: తుమ్మల



కాళేశ్వరం వివాదంలోకి తనను అనవసరంగా లాగుతున్నారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. మాజీ మంత్రి, భాజపా ఎంపీ ఈటల రాజేందర్ కాళేశ్వరం కమిషన్ ముందు అబద్ధాలు చెప్పారని, ఆయన చెప్పినట్లు

వివరాలు 2లో..

# నేడు మంత్రివర్గ విస్తరణ

- మొదటి పేజీ తరువాయి

అవకాశం ఇస్తే ఆయన సోదరుడు, మంత్రి వెంకట్‌రెడ్డిని కూడా కొనసాగించడం కష్టమని, ఇద్దరిలో ఒకరికి మాత్రమే చోటు కల్పించాల్సి ఉంటుందని అధిష్ఠానం స్పష్టంచేయడంతో ఈ అంశాన్ని ప్రస్తుతానికి పక్కనపెట్టినట్లు తెలిసింది.

**విస్తృత చర్చల అనంతరం..**

గతంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీనియర్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌లతో కాంగ్రెస్ అధిష్ఠానం చర్చించింది. అందరి అభిప్రాయాలు విన్న తర్వాత ఎవరెవరికి చోటు కల్పించాలో నిర్ణయం చెబుతామన్న అధిష్ఠానం శనివారం తన అభిప్రాయాన్ని తెలిపినట్లు సమాచారం. అనంతరం పార్టీకి సంబంధించిన పలువురు నాయకులతో ముఖ్యమంత్రి చర్చించినట్లు తెలిసింది. నాలుగో పేరును ప్రస్తుతానికి పక్కనపెట్టి రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ముగ్గురికి అవకాశం కల్పిస్తే మరో మూడు స్థానాలు ఖాళీగా ఉంటాయి. వీటితోపాటు చీఫ్ విప్ పదవి భర్తీకి కూడా కసరత్తు సాగుతోంది. బీసీల నుంచి ఆది శ్రీనివాస్ ప్రస్తుతం శాసనసభలో విప్‌గా ఉన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి మంత్రివర్గంలో ఎవరూ లేనందున వికారాబాద్ ఎమ్మెల్యే, సభాపతి ప్రసాద్‌కుమార్‌ను మంత్రివర్గంలోకి తీసుకుని అదే సామాజికవర్గానికి చెందిన మరొకరికి సభాపతి పదవి ఇస్తే ఎలా ఉంటుందనే అంశం కూడా పార్టీ పరిశీలనలో ఉన్నట్లు నేతలు చెబుతున్నారు. మంత్రి పదవుల కోసం గట్టిగా పోటీపడుతున్నవారిలో ఒకరికి చీఫ్ విప్ పదవి ఇచ్చి సర్దుబాటు చేసే అవకాశాలున్నాయి. గత 4 రోజులుగా హైదరాబాద్‌లోనే ఉన్న మీనాక్షి నటరాజన్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో విస్తృతంగా చర్చించిన నేపథ్యంలో సామాజిక న్యాయాన్ని దృష్టిలో పెట్టుకుని విస్తరణ ఉండాలని అధిష్ఠానానికి సూచించినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. పార్టీ లైనుకు భిన్నంగా ఎవరు మాట్లాడినా తదుపరి పదవుల్లో వారికి ప్రాధాన్యం ఉండదని స్పష్టం చేస్తున్నట్లు సమాచారం.

**సీఎంకు వినతిపత్రం..**

ఎస్సీ వర్గీకరణ అమలుకు దేశంలోనే తొలిసారి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టినందున దానిప్రకారం మంత్రివర్గంలో తమ వర్గానికి తగు ప్రాతినిధ్యం కల్పించాలని మాదిగ సామాజికవర్గ ఎమ్మెల్యేలు శనివారం సీఎం రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి వినతిపత్రం అందజేశారు. అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వేముల వీరేశం, సామేల్, కవ్వంపల్లి సత్యనారాయణ, కాలె యాదయ్య సీఎంను కలిసినవారిలో ఉన్నారు. గత ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కూడా తమ వర్గానికి తగినన్ని టికెట్లు ఇవ్వలేదని, అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా అవకాశం రాలేదని, మంత్రివర్గంలో తప్పనిసరిగా ఒకరికి చోటు కల్పించాలని వారు సీఎంను కోరినట్లు తెలుస్తోంది.

# అక్రమ నిర్మాణాలపై ఎవరైనా ఫిర్యాదు చేయొచ్చు

- మొదటి పేజీ తరువాయి

స్పష్టం చేసింది. హైదరాబాద్ బేగంపేట బీఎస్ మక్తాలో 400 చదరపు గజాల్లో అనుమతుల్లేకుండా చేపట్టిన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలంటూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ చేగూరి అనిత అండాళ్లు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ టి.వినోద్‌కుమార్ విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. “పిటిషనర్, పిటిషనర్ కుమారుడు 200 గజాల చొప్పున కొనుగోలు చేసి విడివిడిగా స్టిల్ట్‌తోపాటు రెండంతస్తుల నిర్మాణాలకు అనుమతి తీసుకున్నప్పటికీ, తరువాత 400 చదరపు గజాల్లో గ్రౌండ్‌తోపాటు 4 అంతస్తుల నిర్మాణాలకు అనుమతులను సవరించాలంటూ దరఖాస్తు చేశారు. తరువాత పటిష్ఠత, వాస్తు నేపథ్యంలో అయిదో అంతస్తు నిర్మించారు. అనుమతుల సవరణతోపాటు తరువాత క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసినా, దానిపై అధికారులు నిర్ణయం తీసుకోలేదు. ఆ ప్రాంతంలో నివసించని నరేందర్ అనే వ్యక్తి వేసిన పిటిషన్ ఆధారంగా హైకోర్టు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ పిటిషన్‌లో మమ్మల్ని ప్రతివాదులుగా చేర్చకుండా, మా వాదన వినకుండా సింగిల్ జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ఆధారంగా జీహెచ్ఎంసీ అధికారులు నోటీసులు జారీ చేశారు. అప్పీలు దాఖలు చేస్తే సింగిల్ జడ్జి వద్దనే పునస్సమీక్ష కోరాలని, లేదంటే తాజా పిటిషన్ దాఖలు చేసుకోవాలని ఆదేశించడంతో ఇక్కడ పిటిషన్ దాఖలు చేశారు’ అని తెలిపారు. జీహెచ్ఎంసీ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ నిర్మాణాలకు అనుమతులను తిరస్కరించినట్లు చెప్పారు. క్రమబద్ధీకరణ కేవలం 2015లోపు చేపట్టిన నిర్మాణాలకే వర్తిస్తుందన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. ప్రైవేటు వ్యక్తి అక్రమ నిర్మాణాలపై అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోకపోవడంతో హైకోర్టును ఆశ్రయించగా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిందన్నారు. అలాంటప్పుడు పిటిషనర్‌ను ప్రతివాదిగా చేయకపోవడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమన్న వాదన సరికాదన్నారు. అనుమతుల ప్రకారం నిర్మించి, అక్రమ నిర్మాణం క్రమబద్ధీకరణకు అధికారులు అంగీకరించిన తరువాత వారు చర్యలు చేపట్టి ఉంటే.. పిటిషనర్ హక్కుల పరిరక్షణ అంశాన్ని కోర్టు పరిగణనలోకి తీసుకోలేదని చెప్పవచ్చని, అయితే ఇక్కడ ఎలాంటి అనుమతుల్లేకుండా నిర్మాణాలు చేపట్టారన్నారు. అందువల్ల సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులు సహేతుకం కావని చెప్పలేమన్నారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు జీహెచ్ఎంసీ ఇచ్చిన నోటీసులను రద్దు చేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌లో జోక్యం చేసుకోలేమంటూ కొట్టివేశారు. అయితే పిటిషనర్ పెట్టిన క్రమబద్ధీకరణ దరఖాస్తుపై ఎ.ప్రవీణ్‌కుమార్ కేసులో ఇదే హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పరిష్కరించాలని జీహెచ్ఎంసీకి సూచించారు.

# మేడిగడ్డ నుంచి ఐదేళ్లలో ఎత్తిపోసింది 162 టీఎంసీలే

- మొదటి పేజీ తరువాయి

అక్కడి నుంచి 2019-20లో 61 టీఎంసీలు, 2020-21లో 31.82, 2021-22లో 33, 2022-23లో 25.97, 2023-24లో 8.93 టీఎంసీలు కలిపి 162 టీఎంసీలు ఎత్తిపోశారు. వరదలతో దిగువకు వదిలిన 63 టీఎంసీలు పోనూ మిగులు నీటితో 22 లక్షల ఎకరాలకు ఎట్లా నీరిచ్చినట్లు? మరోవైపు 2022లో సిరిపురం (అన్నారం) పంప్‌హౌస్, కన్నెపల్లి (మేడిగడ్డ) పంప్‌హౌస్ గోడ కూలి.. మోటార్లన్నీ దెబ్బతిన్నాయి. 2023 అక్టోబరు 21న మేడిగడ్డ బ్యారేజీ కుంగింది. మూడు బ్యారేజీలను నీళ్ల మళ్లింపునకు కాకుండా నిధుల మళ్లింపునకు నిర్మించారు. 1975లో రాతితో నిర్మించిన ఫరక్కా బ్యారేజీ ఇప్పటికీ చెక్కు చెదరలేదు.

**కాంగ్రెస్‌కు పేరు వస్తుందని..**

తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీని కడతామని మహారాష్ట్రతో ఒప్పందం చేసుకొని ఏనుగులతో ర్యాలీలు తీయలేదా? కాంగ్రెస్‌కు పేరు వస్తుందని, భారాసకు పైసలు రావనే దానిని నిర్మించలేదు. ఆ బ్యారేజీ నిర్మించి ఉంటే 100 కి.మీ. వరకు గ్రావిటీ ద్వారా నీళ్లు వచ్చేవి. అలాకాకుండా 100 కి.మీ. దిగువకు వెళ్లి మేడిగడ్డ నుంచి నీటిని పైకి ఎత్తిపోసి, వరదలు వస్తే మళ్లీ దిగువకు వదులుతున్నారు. ఇది ఎత్తిపోతలు కాదు. తిప్పిపోతల పథకం. తెలంగాణ ఏర్పడే నాటికి ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పనులు చేపట్టగా 2016 నాటికి రూ.11,679 కోట్లు వ్యయం చేశారు. అయినా ఆ ప్రాజెక్టును మార్చారు. మేడిగడ్డ బ్యారేజీ వైఫల్యానికి ప్రధాన కారకులు కేసీఆర్, హరీశ్‌రావులే. 2018 వరకు నీటిపారుదలశాఖ మంత్రిగా ఉండి ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకు హరీశ్‌రావు ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాల్సింది పోయి ఎదురుదాడికి దిగుతున్నారు. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదని ఏ రోజూ కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) చెప్పలేదు. నీటిపారుదలపై మీరు చేసిన అప్పులకు ఏటా రూ.16 వేల కోట్ల వడ్డీ కట్టాల్సి వస్తోంది. కాళేశ్వరం పంపుహౌసులన్నీ నడిపిస్తే ఏటా రూ.10 వేల కోట్ల విద్యుత్తు బిల్లు వస్తుంది. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మించి ఉంటే రూ.వెయ్యి కోట్ల విద్యుత్తు బిల్లు వచ్చేది. మీ తప్పుడు నిర్ణయాలతో రాష్ట్రంపై శాశ్వతంగా ఆర్థిక భారం పడింది” అని ఉత్తమ్ పేర్కొన్నారు.

# ఏపీ సచివాలయంలో ఉద్యోగాలంటూ ఘరానా మోసం

ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి, ఏడుగురు నిరుద్యోగ యువకుల నుంచి ఏకంగా రూ.53 లక్షలు కొల్లగొట్టిన ఓ మోసపూరిత ముఠా గుట్టును విజయనగరం పోలీసులు ఛేదించారు. ఈ కేసుకు సంబంధించి నలుగురు నిందితులను అరెస్టు చేసి, వారి నుంచి రూ.6 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ ఎం. శ్రీనివాసరావు నేడు మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.

**ఫేస్‌బుక్‌లో ప్రకటనతో మొదలైన మోసం**

విజయనగరం పట్టణంలోని ప్రదీప్ నగర్‌కు చెందిన కె. సాయి వెంకట్ సుజిత్ అనే వ్యక్తి ఈ మోసానికి ప్రధాన సూత్రధారి అని పోలీసులు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని, ఆసక్తి కలిగిన వారు తనను సంప్రదించాలంటూ సుజిత్ ఫేస్‌బుక్‌లో ఒక పోస్టు పెట్టాడు. ఈ ప్రకటన చూసిన విజయనగరం, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి జిల్లాలకు చెందిన ఏడుగురు నిరుద్యోగ యువకులు సుజిత్‌ను సంప్రదించారు. విజయవాడలోని సచివాలయంలో వివిధ ప్రభుత్వ విభాగాల్లో అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాలు కచ్చితంగా ఇప్పిస్తానని వారిని నమ్మించాడు. ఈ క్రమంలో వారి నుంచి విడతలవారీగా మొత్తం రూ.53 లక్షలు వసూలు చేశాడు. అనంతరం, వారికి నకిలీ అపాయింట్‌మెంట్ ఆర్డర్లు సృష్టించి అందజేశాడు.

బాధితులను నమ్మించేందుకు, ఈ ముఠా సభ్యులు ఏడుగురు యువకులను విజయవాడకు తీసుకువెళ్లి, అక్కడ నెల రోజుల పాటు ఉంచారు. త్వరలోనే ఉద్యోగంలో చేరే సమాచారం వస్తుందని చెప్పి వారిని వెనక్కి పంపించేశారు. అయితే, ఎంతకాలం ఎదురుచూసినా ఎలాంటి సమాచారం రాకపోవడంతో తాము మోసపోయామని గ్రహించిన బాధితులలో ఒకరైన ఎస్.కోటకు చెందిన ఎస్. వినోద్, విజయనగరం ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన సీఐ ఎస్. శ్రీనివాస్ కేసు నమోదు చేసి, దర్యాప్తు ముమ్మరం చేశారు.

**పక్కా సమాచారంతో నిందితుల అరెస్ట్**

పోలీసుల విచారణలో ఈ ముఠాలో మొత్తం తొమ్మిది మంది సభ్యులు ఉన్నట్లు తేలింది. వీరిలో ఐదుగురు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు కాగా, నలుగురు హైదరాబాద్ వాసులుగా గుర్తించారు. తమపై కేసు నమోదైందని తెలియగానే నిందితులు పరారయ్యారు. అయితే, ముఠాలో కీలక నిందితుడైన సాయి వెంకట్ సుజిత్‌కు అనారోగ్యంగా ఉందని, అతడిని చూసేందుకు మిగిలిన నిందితుల్లో కొందరు సీహెచ్ మహేష్, రూబిన్ కుమార్, జాన్, యాకూబ్ విజయనగరం వస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. ఈ సమాచారంతో అప్రమత్తమైన పోలీసులు, విజయనగరం రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో మాటువేసి, చాకచక్యంగా వ్యవహరించి ఆ నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు తమ నేరాన్ని అంగీకరించినట్లు డీఎస్పీ తెలిపారు. నకిలీ ఐడీ కార్డులు, అపాయింట్‌మెంట్ ఆర్డర్లను హైదరాబాద్‌లో తయారు చేసినట్లు వారు వెల్లడించారు.

ప్రస్తుతం అనారోగ్యంతో ఉన్న ప్రధాన నిందితుడు సుజిత్ కోలుకున్న వెంటనే అరెస్టు చేస్తామని డీఎస్పీ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. పరారీలో ఉన్న మిగిలిన నిందితులను కూడా త్వరలోనే పట్టుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన సీఐ శ్రీనివాస్, ఎస్ఐ ప్రసన్నకుమార్ మరియు ఇతర పోలీసు సిబ్బందిని డీఎస్పీ అభినందించారు. నిరుద్యోగులు ఇలాంటి మోసపూరిత ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా ఉద్యోగాల పేరిట డబ్బులు అడిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు.

# ఏడు రోజుల్లో కోటి మందికి పైగా రేషన్ సరఫరా

- మొదటి పేజీ తరువాయి

రేషన్ అందజేశామని మంత్రి తెలిపారు. అంటే 72 శాతం మందికి రేషన్ సరుకులు అందజేశామన్నారు. అదేవిధంగా 98,77,670 మంది కార్డుదారులకు పంచదార పంపిణీ చేశామని, ఇది 67.56 శాతమని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. 65 సంవత్సరాల పైబడిన వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఇంటి వద్దకే సరుకులు అందించే సేవను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఇప్పటివరకు 11,05,439 మందికి ఈ విధంగా పంపిణీ చేసినట్లు వెల్లడించారు. రేషన్ తీసుకునే కుటుంబాల సంఖ్యలో గణనీయమైన పెరుగుదల కనిపిస్తుందన్నారు. “ఇంటింటికీ సేవ” లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు లబ్ధిదారులు ఉదయం నుంచి సాయంత్రం వరకు తమకు అనుకూల సమయాల్లో రేషన్ సరుకులు తీసుకునే వెసులుబాటు కల్పించామని తెలిపారు. రేషన్ షాపుల్లో వినియోగదారుల కోసం మరింత సౌకర్యవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేశామని, గతంలో ఉన్న పాత రేషన్ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టామని గుర్తు చేశారు.

సరఫరా వ్యవస్థలో పొరపాట్లకు తావు లేకుండా, సేవా దృక్పథంతో డీలర్లు పనిచేయాలని సూచించారు. పారదర్శకంగా, బాధ్యతతో, ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

# ‘మీ అంతు చూస్తా’..

- మొదటి పేజీ తరువాయి

పాల్పడ్డాడు. ఇటీవల బోరబండలో చనిపోయిన సర్దార్‌కి సంబంధిం చిన వ్యక్తిగా చెప్పుకొచ్చాడు అగంతకుడు. అసభ్యకరమైన పదజాలంతో బెదిరింపులకు పాల్పడుతున్నాడంటూ మేయర్ పీఆర్వో పోలీసులకు కంప్లైంట్ చేశాడు. మేయర్ పీఆర్వో ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసీయుద్దీన్ వేధింపులు భరించలేక ఆత్మహత్యకు పాల్పడుతున్నానంటూ బోరబండకు చెందిన సర్దార్ ఇటీవల సూసైడ్ చేసుకున్న విషయం తెలిసిందే. సర్దార్ మరణం రాజకీయ రంగు పులుముకుంది. బోరబండలో కాంగ్రెస్ కార్పొరేటర్ బాబా ఫసీయుద్దీన్, ఆయన కుటుంబ సభ్యులకు ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరినందుకే బాబా ఫసీయుద్దీన్?పై బీఆర్ఎస్ తప్పుడు ఆరోపణలు చేస్తోందని కాంగ్రెస్ కౌంటర్ ఇచ్చింది. సర్దార్ మరణాన్ని బీఆర్ఎస్ రాజకీయం కోసం వాడుకుంటోందని ఫైర్ అయ్యింది. ఈ నేపథ్యంలో సర్దార్ మనిషినంటూ గుర్తు తెలియని వ్యక్తి మేయర్?కు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడటం గమనార్హం.

# రాజధానిలో 65 వేల కొత్త ఆటోలు

- మొదటి పేజీ తరువాయి

వరకే పరిమితం చేస్తున్నట్లు రవాణాశాఖ స్పష్టం చేసింది. కాలుష్య సమస్యకు దారితీసే డీజిల్, పెట్రోల్‌తో నడిచేవాటికి కాకుండా ఇంధనంగా సీఎన్జీ, ఎల్పీజీ వంటి వాటిని ఉపయోగించే ఆటోలకే అనుమతులు ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ మేరకు రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఒక వ్యక్తికి ఒకటికి మించి పర్మిట్లు ఇవ్వొద్దని రవాణాశాఖ స్పష్టం చేసింది.

**సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా..**

ఆటోల సంఖ్య పెరిగినా కాలుష్యం పెరగదని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. తాజా నిర్ణయంతో 65 వేల కుటుంబాలకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. ‘సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా హైదరాబాద్‌లో కాలుష్యాన్ని తగ్గించడానికి ఈ నిర్ణయం ఎంతగానో ఉపయోగపడుతుంది’ అని పేర్కొన్నారు.

# సబ్‌కమిటీ కంటే ముందే మేడిగడ్డకు అనుమతి

- మొదటి పేజీ తరువాయి

మంత్రివర్గ ఉపసంఘానికి, కాళేశ్వరానికి సంబంధం లేదని తుమ్మల పేర్కొన్నారు. కాళేశ్వరంపై మంత్రివర్గ ఉపసంఘం ఎప్పుడూ నివేదిక ఇవ్వలేదని, అసలు కాళేశ్వరం ప్రాజెక్టే మంత్రిమండలి ఆమోదం పొందలేదన్నారు. శనివారం సచివాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. “కమిషన్ ఎదుట ఈటల ఇచ్చిన వాంగ్మూలం పూర్తిగా అవాస్తవం. ఆయన అనాలోచితంగా చెప్పారా? లేదంటే ఆ రకంగా చెప్పాల్సిన పరిస్థితులు దాపురించాయా? నా 43 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎక్కడా తప్పు చేయలేదు.

ఈటల చెప్పిన సబ్ కమిటీ కాళేశ్వరం నిర్మాణం కోసం వేసింది కాదు. 2016 మార్చి 1న అప్పటి భారాస ప్రభుత్వం మేడిగడ్డ నిర్మాణానికి అనుమతులిస్తూ జీవోను జారీ చేసింది. ఆ తర్వాత 15 రోజులకు 2016 మార్చి 15న.. ప్రాణహిత, దేవాదుల, కంతనపల్లి, దుమ్ముగూడెం తదితర పెండింగ్ ప్రాజెక్టుల రీ ఇంజినీరింగ్‌పై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటైంది. ఆ ఉపసంఘంలో హరీశ్‌రావు, ఈటల, నేను ఉన్నాం. ఈ కమిటీ కాళేశ్వరం గురించి ఎలాంటి నివేదిక ఇవ్వలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశం మంత్రిమండలి వద్దకు రాలేదు. ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌తో మాత్రమే ఆ పనులు జరిగాయి. ప్రాజెక్టు నిర్మాణం చేపట్టిన మూడేళ్ల తర్వాత సవరించిన అంచనాలు మాత్రమే క్యాబినెట్ ముందుకు వచ్చాయి. ఇన్ని అబద్ధాలు చెప్పాల్సిన అవసరం ఈటలకు ఎందుకు వచ్చిందో, తప్పును ఎందుకు తన భుజాల మీదకు వేసుకోవాల్సి వచ్చిందో ఆయన స్పష్టం చేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టు.. క్యాబినెట్ ఉమ్మడి నిర్ణయం అని హరీశ్‌రావు చెప్పడం సరికాదు. దీనికి సంబంధించిన జీవోలు, ఆనాడు ఉపసంఘంగా మేం ఇచ్చిన నివేదికలు అన్నీ నా వద్ద ఉన్నాయి. వీటన్నింటినీ సుమోటోగా జస్టిస్ ఘోష్ కమిషన్ దృష్టికి తీసుకెళతాను” అని తుమ్మల తెలిపారు.

# డ్వాక్రా మహిళల కోసం ‘ఎన్టీఆర్ విద్యా సంకల్పం’

- మొదటి పేజీ తరువాయి

ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. ఈ పథకం కోసం ఏటా రూ.200 కోట్లు కేటాయించనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. డ్వాక్రా సభ్యులకు ప్రస్తుతం స్త్రీనిధి ద్వారా 11% వడ్డీతో రుణాలిస్తున్నారు. అయితే, పిల్లల విద్యాభ్యాసం కోసం ఎక్కువ వడ్డీకి అప్పులు చేసి తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్న విషయం ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలోనే పేద కుటుంబాలు అప్పులపాలు కాకుండా తక్కువ వడ్డీకే స్త్రీనిధి ద్వారా విద్యారుణం అందించేందుకు సరికొత్త సంక్షేమ పథకానికి రూపకల్పన చేసింది. ఈ పథకం కింద రూ.10 వేల నుంచి గరిష్ఠంగా రూ.లక్ష వరకు రుణం ఇస్తారు. ఈ మేరకు అధికారులు ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించారు. కేజీ నుంచి పీజీ వరకు ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా త్వరలో ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చేలా అధికారులు కసరత్తు పూర్తి చేశారు.

**ఖర్చు వివరాలు చెప్పాల్సిందే..**

పిల్లల విద్యాభ్యాసం కోసం తీసుకువస్తున్న ఈ పథకం దుర్వినియోగం కాకుండా అధికారులు నిబంధనలు కూడా సిద్ధం చేశారు. ఈ రుణం తీసుకున్న మహిళలు తమ పిల్లల చదువు కోసమే ఆ మొత్తాన్ని వినియోగించాలి. తీసుకున్న రుణంతో ఏం కొనుగోలు చేశామనే వివరాలను వెల్లడించాల్సి ఉంటుంది. స్కూలు, కాలేజీ ఫీజు చెల్లింపులు, పుస్తకాలు, యూనిఫాం, సైకిల్ (ఇంటి నుంచి దూరంగా ఉండే పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల కోసం) కొనుగోలుకు అనుమతిస్తారు. విద్యారుణం ఖర్చుకు సంబంధించిన రసీదులను తల్లిదండ్రులు స్త్రీనిధి అధికారులకు అందించాలి. అదేవిధంగా తీసుకున్న రుణాన్ని 24 నెలల నుంచి గరిష్ఠంగా 36 నెలల వాయిదాలలో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.

## ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నూతన కమిటీలను పూర్తి చెయ్యండి




**సీకే న్యూస్ జూన్ 7 శనివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**కందుకూరి సోమన్న మాదిగ, హనుమకొండ జిల్లా ఇన్చార్జి
ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల హన్మకొండ మండల ముఖ్య నాయకుల సమావేశం ఎమ్మార్పీఎస్ ధర్మసాగర్ మండల ఇంచార్జి గంగారపు శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేయడమైనది.
ఈ కారక్రమానికి ముఖ్య అతిథిలుగా హన్మకొండ జిల్లా ఇంచార్జీ ఎం ఎస్ పి సీనియర్ నాయకులు కందుకూరి సోమన్న మాదిగ, కో %-%ఇంచార్జీ ఎమ్మెస్ ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జులై 7న ఎమ్మార్పీఎస్ 31వ వార్షికోత్సవాన్ని గ్రామ గ్రామన ఘనంగా నిర్వహించాలని పిలుపునిస్తూ ఈ నెల రోజుల పాటు ఎమ్మార్పీఎస్ సంస్థ గత నిర్మాణం పూర్తి చేయాలని,హనుమకొండ జిల్లాలోని అన్ని మండల , ప్రతి గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ , అనుబంధ సంఘాల కమిటీల ఏర్పాటు జరగాలని పిలుపునిచ్చారు.
హనుమకొండ జిల్లాలోని ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులను 14 మండలాలకు ఇంచార్జీ, కో- ఇన్చార్జీలుగా నియమించారు. వీరి నేతృత్వంలో గ్రామాలలో మాదిగల సమావేశాలను నిర్వహించి కమిటీలను ఏర్పాటు చేస్తామని ప్రతి గ్రామ గ్రామానికి మేము వస్తామని అన్నారు.నూతన కమిటీల ఏర్పాటుతో ఒక సైన్యంలా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దేశవ్యాప్తంగా మరో పోరాటానికి సిద్ధమవుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో
ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బందారి సురేందర్ మాదిగ ,
ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు
గద్దల సుకుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ, వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బొడ్డు ప్రణయ్ మాదిగ
ఎమ్మెస్ ఎఫ్ నాయకులు పుట్ట సిధార్థ, కొట్టె సంజీవ్ ద్రావిడ్, కొట్టె అబిలాష్,తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పై వివక్షత సరికాదు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జూన్ 07,** భద్రాచలం మాల మహానాడు పట్టణ కమిటీ బర్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ఏఎంసి కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ మాట్లాడుతూ తాము చేస్తున్న వృత్తిపట్ల నిబద్ధతతో పని చేస్తున్న దళిత జర్నలిస్టులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని ఆయన అన్నారు. ఆలయం లో జరుగుతున్న పరిణామాలపై కథనాలు ప్రచురించిన కొంత మంది జర్నలిస్టులను ఇబ్బంది పెట్టే విధంగా కేసులు పెట్టడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఆలయంలో ఏదైనా పొరపాటు జరిగితే సరిదిద్దుకోవాల్సిన అధికారులు మత ప్రాతిపదికన నోటీసులు పంపించి కక్షపూరిత వైఖరి అవలంబించడం మాల మహానాడు కమిటీ ఖండిస్తుందన్నారు. ఇటువంటి ధోరణి మానకపోతే మాల మహానాడు ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపడుతామని ఆయన హెచ్చరించారు.

## సంక్షేమమైనా... సహాయమైనా పొంగులేటి ముందంజ



**సి కె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** సంక్షేమమైనా... సహాయమైనా అందించడంలో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముందంజలో ఉంటారని ఆయన క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని బారుగూడెం, గొల్లగూడెం, ఏదులాపురం, వరంగల్ క్రాస్ రోడ్డు, మద్దులపల్లి, జలగంనగర్, నాయుడుపేట, కేబీఆర్ నగర్, రాజీవ్ గృహకల్ప, రెడ్డిపల్లి, ముత్తగూడెం ప్రాంతాల్లో ఇటీవల మృతి చెందిన 20మంది వ్యక్తుల కుటుంబాలను ఓదార్చి పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున ఒక్కో కుటుంబానికి రూ. 10వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... మంత్రిగా ఒకవైపు ప్రభుత్వం తరుపున సంక్షేమ కార్యక్రమాలను ప్రజల దరిచేర్చుతూనే... ఇంకోవైపు తన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబాలకు ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నారని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లోనూ ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, బాణోతు కిశోర్, భూక్యా సురేష్ నాయక్, బండి జగదీశ్, అజ్మీరా అశోక్ నాయక్, వెంపటి రవి, తమ్మినేని నవీన్, కందుకూరు వెంకట నారాయణ, యాకుబ్, తిప్పిరెడ్డి వీరా రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మహేశ్ , బానోతు దివ్య తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు బారుగూడెంలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# పోడు "పంటలకు ప్రాణం"...!!

- పోడు పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం.
- విద్యుత్ శాఖ సర్వే.
- సస్యశ్యామలంగా మారనున్న బీడు భూములు.
- కొండ రెడ్ల గ్రామాల్లో ప్రయోగాత్మకం.
- ఫలిస్తున్న ఐటీడీఏ పీవో రాహుల్ చర్యలు.
- గిరిజన రైతాంగం హర్షాతిరేకాలు.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 07,**కొండ కోనలే ఆవాసంగా...అడవి తల్లి ఒడి బడిగా... తరతరాల సంప్రదాయానికి పెట్టింది పేరైన అడవి బిడ్డల కల త్వరలో సాకారం కాబోతోంది. తమ జీవన విధానంలో ప్రధాన భాగం వ్యవసాయ ప్రగతికి భద్రాచలం ఐటీడీఏ అండగా నిలబడింది. ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్నా గిరిజన అటవీ పోడు భూములకు పట్టాలివ్వటమే కాదు..ఆ భూములను సస్యశ్యామలంగా మార్చేందుకు ఐటిడిఏ పిఓ బి. రాహుల్ ఐఏఎస్ నడుం బిగించారు. గిరిజన విద్య, వైద్య, సాంస్కృతిక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి ఇప్పటికే " గిరిజన బాంధవుడి "గా చక్కని పేరు తెచ్చుకున్న పిఓ రాహుల్ మరో వినూత్నమైన సహాయానికి శ్రీకారం చుట్టారు. మారుమూల అటవీ పల్లెల్లో నివాసముంటున్న కొండ రెడ్ల జీవితాల్లో వెలుగులు నింపటానికి వారికి ప్రభుత్వం కేటాయించిన అటవీ పోడు పట్టా భూములకు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలకు ఉపక్రమించారు. పట్టా పోడు బీడు భూములను పంట భూములుగా సస్యశ్యామలంగా తీర్చిదిద్దేందుకు విద్యుత్ సౌకర్యం కల్పనకు మాస్టర్ ప్లాన్ రూపొందించారు. దీంతో అతి త్వరలోనే అశ్వరావుపేట, దమ్మపేట మండలాల్లోని పలు కొండారెడ్డి ఆవాస ప్రాంతాల్లో పోడు భూములు విద్యుత్ సౌకర్యానికి నోచుకోనున్నాయి. పిఓ రాహుల్ దూరదృష్టి గిరిజన రైతాంగానికి వరంగా మారింది

**పోడు పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం ...**

తరతరాలుగా గిరిజన రైతాంగం పోరాడి తాము ఇప్పటికే సాగు చేసుకుంటున్న పోడు భూములకు ప్రభుత్వం నుంచి పట్టాలు పొందారు. కేవలం ఈ భూముల్లో ఆకాశవాయి పంటలు మాత్రమే పండుతున్నాయి. అతివృష్టి,అనావృష్టితో ప్రతి ఏటా పోడు పట్టా భూముల్లో పంటలు గిరిజన రైతాంగం నోటికి రాకుండానే పాడైపోతున్నాయి. ఈ విషయాన్ని గమనించిన భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ గిరిజన పోడు పట్టా భూములు బీడు భూములను సస్యశ్యామలంగా మార్చే పనిలో పడ్డారు. ఈ సమస్యపై ఐటిడిఏ పీఓ వ్యవసాయ శాఖ అధికారులతో పలుమార్లు ముచ్చటించారు. విద్యుత్ శాఖ తో కూడా సంప్రదింపులు జరిపారు. ఆయా భూములకు విద్యుత్ సౌకర్యం కల్పిస్తే మోటార్ల ద్వారా గిరిజన రైతాంగం పట్టా పోడు బీడు భూములను పంట భూములుగా మార్చేందుకు వీలు కలుగుతుందని తద్వారా గిరిజన రైతాంగం అభివృద్ధి బాట పడుతుందని భావించారు. ఈ విషయాన్ని ప్రభుత్వానికి కూడా నివేదించారు. గిరిజన తెగల్లో కొండలు,గుట్టలకే పరిమితమైన కొండరెడ్ల పోడు పట్టా భూములకు ప్రధానంగా విద్యుత్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి నివేదికలు పంపడంతో సానుకూలంగా అనుమతులు లభించాయి. తెలంగాణ రాష్ట్రంలోనే ఏ ఐటీడీఏలో కూడా పోడు భూముల్లో విద్యుత్ సౌకర్యంకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. అది కేవలం భద్రాచలం ఐటీడీఏకే దక్కటం గమనార్హం. గిరిజన రైతుల పోడు పట్టా భూముల్లో విద్యుత్ సౌకర్యం ఏర్పాటుకు అటవీశాఖ అడ్డంకులు లేకుండా పిఓ రాహుల్ ముందస్తుగా చర్యలు తీసుకున్నారు.

**కొండరెడ్ల గ్రామాల్లో ప్రయోగాత్మకం ...**

భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని అశ్వరావుపేట మండలం వినాయకపురం కొండరెడ్ల ప్రాంతాల్లో 5.975 హెక్టార్ల పోడు భూములు త్వరలో విద్యుత్ సౌకర్యానికి నోచుకోనున్నాయి. ఇక్కడ దాదాపు 37 మంది కొండ రెడ్ల రైతుల పోడు పట్టా భూములకు మేలు చేకూరనుంది. అదేవిధంగా దమ్మపేట మండలం గురువాయిగుండంలో 0.375 హెక్టర్ల పోడు పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం ఏర్పరచనున్నారు. 8 మంది కొండ రెడ్ల రైతులకు ప్రయోజనం చేకూరనుంది.ఆయా పోడు పట్టా భూములకు ఇప్పటికే ఫారెస్ట్ అనుమతులు వచ్చి ఉన్నాయి. ప్రస్తుతం విద్యుత్ శాఖ సర్వే కొనసాగుతోంది. ఎటువంటి రెవెన్యూ సమస్యలు తలెత్తకుండా ఆయా పోడు పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించే సర్వే పనులు నిర్వహిస్తున్నారు. త్వరలోనే గిరిజన కొండరెడ్ల రైతాంగానికి పెద్ద ఎత్తున మేలు జరగనుంది. పోడు పట్టా భూములు సస్యశ్యామల భూములుగా కళకళలాడనున్నాయి. భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్ ఐఏఎస్ చూపిస్తున్న చొరవపట్ల గిరిజన రైతాంగం హర్షాతిరేఖలు వ్యక్తం చేస్తున్నారు.


## ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే ప్రధమ కర్తవ్యం - రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**విజయవంతంగా జరిగిన మెగా మెడికల్ క్యాంపు...**



**సి కె న్యూస్ ప్రతినిధి:**మనిషి తన జీవితంలో ఆనందంగా జీవితం కొనసాగించడానికి ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే ప్రధమ కర్తవ్యంగా ఉండాల్సిన అవసరం వుంది అని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం మంచికంటి భవన్ లో సి పి యం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, బోడేపూడి విజ్ఞాన కేంద్రం బి వి కె ఆధ్వర్యంలో జరిగిన బిపి, షుగర్ మెడికల్ క్యాంపు విజయవంతం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆధునిక కాలంలో మానవుడు తన అవసరాల కోసం సంపాదన ధ్యాసలో పడి తన ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యంగా వుండటం వల్ల చిన్న వయసులోనే చాలా పెద్ద అనారోగ్య సమస్యలతో బారిన పడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. అనారోగ్యం వచ్చిన తర్వాత ఎంత డబ్బులు పెట్టినా ఒకసారి ప్రాణం దక్కదని, చిన్నప్పుడు నుంచి ప్రతి మనిషి వ్యాయామం చేయడంతో పాటు రెగ్యులర్ గా వైద్య పరీక్షలు చేయించుకోవాలి అని సూచించారు. ప్రతి నెల నెలా తప్పకుండా నిర్వహిస్తున్న ఈ మెడికల్ క్యాంపు జిల్లా ప్రజలకు బాగా ఉపయోగకరంగా వుంది అని కొనియాడారు. గత ఎనిమిది సంవత్సరాలుగా బిపి షుగర్ పేషెంట్లకు ఉచిత సేవలు అందించడం గొప్ప విషయం అని తన వంతు సహకారం అందిస్తామని చెప్పారు. రాబోయే కాలంలో ఈ మెడికల్ క్యాంపు సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రముఖ డాక్టర్లు అళనే ప్రవీణ్ కుమార్ , యాలమూడి వినిషా , యాలమూడి వినోద్, సి భారవి, కొల్లి అనుదీప్, జి రాజేష్, జెట్ల రంగారావు, పిల్లలమర్రి సుబ్బారావు , పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు వై శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, యం శివనారయణ, యస్ కె అఫ్జల్ , రామారావు, పి వాసు, వాసిరెడ్డి వీరభద్రం , నాగేశ్వరరావు, సి హెచ్ భద్రం, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

## పరమాచార్య శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహాస్వామి 132 వ వర్ధంతి (జయంతి) మహోత్సవములు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జూన్ 07,**కంచి కామకోటి పీఠం-పరమాచార్య శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహాస్వామి 132 వ వర్ధంతి (జయంతి) మహోత్సవములు ఈ నెల 9, 10 తేదీలలో భద్రాచలం అంబసత్రమునందు కంచి కామకోటి పీఠం రుత్వికులు వేద పండితులచే నిర్వహించబడును. సోమవారం నాడు ఉదయం 7 గంటలకు విఘ్నేశ్వర పూజ కలశస్థాపన హోమం ఉదయం 9 గంటలకు నవ వర్ణ పూజ 12 గంటలకు 30 నిమిషాలకు తీర్థప్రసాదములు సాయంత్రం 4.00 గంటలకు గణపతి నవగ్రహ నక్షత్ర శ్రీరామచంద్ర మూర్తి సీతామాత శ్రీలక్ష్మి శ్రీ ఆంజనేయ హోమములు మహా పూర్ణాహుతి అనంతరం మహాదీపారాధన సాయంత్రం 5.00 గంటలకు శ్రీ సూక్త పురుష సూక్త విష్ణు సహస్రనామాలు శ్రీ విద్యా రామమూర్తి హోమం పూర్ణాహుతి జరుగును. మంగళవారం ఉదయం 7.00 గంటల నుండి గోపూజ , దంపతి పూజ, బాల, కన్య కుమారి, సుహాసిని 108 మంది స్త్రీలకు పూజలు. మధ్యాహ్నం 12:30 కి తీర్థ ప్రసాదములు. ఈ కార్యక్రమం కన్నలూరి సుధాకర శర్మ (మహాపెరియావా సేవా మైయం) తేరాల మణికంఠ సోమయాజి (శ్రీ దేవీ శ్రీ విద్యా పీఠం). గురు శిష్యులు. నిర్వహిస్తున్నారు. కార్యక్రమానికి ఇతోధికంగా స్థానికంగా పలువురు ప్రముఖులు, భగవద్భక్తులు యథాశక్తి సహకారిస్తున్నారు. ప్రముఖ న్యాయవాది డా. వనం కృష్ణవేణి, న్యాయవాది, ఖమ్మం మరియు ఆదిత్య సరస్వతీ కుమార్, సంఖ్యాశాస్త్ర నిపుణులు, ఖమ్మం వారు హార్థిక సహకారిస్తున్నారు. భద్రాచలం భగవద్భక్తులు రెండు రోజులు మహాస్వామి వారి జయంతోత్సవం లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి, శ్రీ శ్రీ శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహా స్వామి కృపకు పాత్రులు కావలసినదిగా, మరియు ఆర్థిక , హార్దిక సహకారం ఈయవలసినదిగా కోరుతున్నాము.

## నేటి పిల్లలే రేపటి పౌరులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు



**జూన్ 07 ( సీ కే న్యూస్) చేగుంట:**
చేగుంట మండలం వడియారం గ్రామంలో బడిబాట కార్యక్రమం శనివారం నాడు ఇంటింటి ప్రచారం జరిగింది. ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గ్రామంలోని వీధుల్లో తిరుగుతూ.. కరపత్రాలు పంచుతూ.. పాఠశాల విశేషాలను తెలియజేస్తూ తల్లిదండ్రులను మెప్పించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, ధనుంజయ, శ్రీనివాస్ గౌడ్, షరీఫ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధిరాములు, ఉపాధ్యాయులు వసంత, అమరేశ్వరి, మరియు సిఆర్ పి పులిరమేష్, పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం.

చేసిన సింగరేణి రైల్వే కాంటాక్ట్ కార్మికులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 07,**సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేసి ఇటీవల గుండె పోటుతో చనిపోయిన రైల్వే స్టేషన్ తోగూడెం వాసి కొమ్ము నరసింహారావు (60) కుటుంబానికి సింగరేణి రైల్వే కాంటాక్ట్ కార్మికులు ఆరు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు.
నరసింహా రావు కుమారుడు కొమ్ము గణేష్ కి శనివారం అట్టి నగదు అందజేశారు. ఈ సందర్భంగా రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు అంగోత్ మంగీలాల్, కుంట రవి లు మాట్లాడుతూ నరసింహారావు మృతి తీరనిలోటని ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేయడంతో పాటు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని పాటించారు ఈ కార్యక్రమంలో రైల్వే కాంటాక్ట్ కార్మికులు కే గురుమూర్తి,గోవిందుల నాగేశ్వరరావు గోవింద శ్రీనివాసరావు, గోవింద వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

# మోడీ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత కాంగ్రెస్ పాలకులకు లేదు.

- ఆరు గ్యారంటీలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం.
- బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్.
- వలిగొండ మండలం బిజెపి పార్టీ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో.
- బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ సమక్షంలో.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 7.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంఘం గ్రామంలో బిజెపి పార్టీ నాయకులు మీడియాతో మాట్లాడుతూ.

అభివృద్ధి చేయడం చేతగాక, ప్రతిపక్షాల మీద నోరు పారేస్తున్న ముఖ్యమంత్రి ఖబర్దార్. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆలేరు అసెంబ్లీ నియోజవర్గంలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రతిపక్ష భారతీయ జనతా పార్టీ అభివృద్ధి నీ అడ్డుకుంటుందని, తెలంగాణ ప్రభుత్వానికి సహకారం అందిస్తలేదని, తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే ఓర్వ లేక పోతున్నారని అనేక విమర్శలు గౌరవ నరేంద్ర మోడీ మీద చేయడం జరిగింది. ఆ విమర్శలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షులు బోల్ల సుదర్శన్ గారి ఆధ్వర్యంలో మండలంలోని సంగెం గ్రామంలో గల మూసీ నది ఒడ్డున ఉన్న భీమ లింగేశ్వర స్వామి ప్రాంగణంలో ముఖ్యమంత్రి చేసిన విమర్శలకు నిరసన గా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గతంలో ముఖ్యమంత్రి ఈ సంగెం గ్రామాన్ని సందర్శించి , ఇక్కడున్న శివయ్య దేవాలయం అభివృద్ధి కోసంరెండు కోట్ల రూపాయలు ప్రకటించడం జరిగింది. మూసి ప్రక్షాళన చేస్తానని ఇక్కడ మూసి నీరు సాగు, తాగు నీరు వినియోగించుకునే విధంగా శుద్ధి చేస్తానని ప్రకటించడం జరిగింది. అని ఏది కూడా ఆచరణలో పెట్టడం లేదు. ఇచ్చిన ఎన్నికల హామీల నెరవేర్చలేని స్థితిలో ఈ రేవంత్ ప్రభుత్వం ఉంది. హామీలను దాటవేయడం కోసం కేంద్ర ప్రభుత్వం మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని నాయకులు విమర్శించడం జరిగింది. ఈ ప్రభుత్వ నడవడం కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులే అని ఇప్పటికైనా ముఖ్యమంత్రి జ్ఞానోదయం కలగాలని బీమాలింగేశ్వరుని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఏల చంద్రశేఖర్ జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి, , మాజీ మండలాధ్యక్షుడు నాగేల్లి సుధాకర్ గౌడ్, వలిగొండ మండల బిజెపి నాయకులు లోడే లింగస్వామి గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎలిమినేటి వెంకటేశం, మందుల నాగరాజు, ఎదురుగట్ల వెంకటేశం, మందడి రంజిత్ రెడ్డి, బుంగమట్ల మహేష్, కొత్త రామచంద్రం, పబ్బు రమేష్, చెరక దానయ్య, గంగపురం శ్రీనివాస్, నరేష్, ఇస్త్రారి, ఏరువా కృష్ణ, ఆవుల శీను, అంబటి సైదుల్ రెడ్డి, విష్ణు చారి, మహిళకార్యకర్తలు, ఇతర గ్రామాల కార్యకర్తలు తదితరు పాల్గొన్నారు.

# వలిగొండలో విజయ డైరీ పార్లర్ ను ప్రారంభించిన.ఎమ్మెల్యే కుంభం.

పాల్గొన్న గుత్తా అమిత్ రెడ్డి.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 7.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో నూతనంగా ఏర్పాటుచేసిన విజయ డైరీ పార్లర్ ను విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డితో కలిసి భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శనివారం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయ డైరీ సేవలు పాల ఉత్పత్తి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని అన్నారు ప్రజలందరూ విజయ డైరీని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ డిప్యూటీ డైరెక్టర్ జి ప్రదీప్ మేనేజర్ మహేష్ ప్రొపరేటర్లు మల్లారెడ్డి కుషాల్ రెడ్డి రైతులు తుమ్మల ఆగిరెడ్డి తుమ్మల మల్లారెడ్డి లింగారెడ్డి విజయ డైరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# త్యాగానికి, సామరస్యానికి ప్రతీక బక్రీద్.

- ముస్లిం మైనార్టీలను వెలివేసే కేంద్రం కుట్రలను తిప్పికొట్టాలి.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.
- ముస్లీం కుటుంబాలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన కూనంనేని.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 07,**కొత్తగూడెం : త్యాగానికి, సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని శనివారం పట్టణ పరిధిలోని బొడగుట్ట ఈద్గా మైదానంలో జరిగిన ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. ముస్లీం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారత దేశంలో అన్ని పండుగలకు కులమతాలకతీతంగా జరుపుకోవడం హర్షణీయమన్నారు. రాగద్వేశాలు వీడనాడి ప్రతి ఒక్కరు సామరస్యా భావాలతో కలిసి మెలిసి జీవించాలని తద్వారా సమాజంలో శాంతిని నెలకొల్పాలన్నారు. పేద, ధనిక తారతమ్యం లేకుండా పండుగ ఉత్సవాలను అందరూ జరుపుకోవాలని, పండుగలు జరుపుకునే స్థితిలో లేని పేదలకు తమవంతు కర్తవ్యంగా తోడ్పాటును అందించి పండుగ వేడుకల్లో భాగస్వామ్యం చేయడం అభినందనీయమన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ ముస్లిం మైనార్టీలను దేశద్రోహులుగా ముద్రిస్తూ వెలివేసే కుట్రలకు పాల్పడుతోందన్నారు.ముస్లిం వ్యతిరేఖ చట్టాలను తీసుకువస్తూ ముస్లిం మైనార్టీలను ముప్పుతిప్పలు పెడుతోందన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి పబ్బంగడుపుకునే నీచ రాజకీయాలకు పాల్పడుతోందని, ఈ కుయుక్తులను కలిసికట్టుగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సబ్ డివిజన్ పోలీస్ అధికారి రహమాన్, మైనార్టీ సంఘాల రాష్ట్ర నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి, నాయకులు వాసిరెడ్డి మురళి, అన్వర్ అలీ,
అమీర్ ఖాద్రి, అయుబ్, ఇస్మాయిల్ ఖాన్, అబ్దుల్ రబ్, ఆబిద్ హుస్సేన్, కరీం పాషా, జావేద్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం: రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్.

కాంగ్రెస్ నాయకులకు జ్ఞానోదయం ఇప్పటికైనా కలగాలని శివలింగానికి ప్రత్యేక పాల అభిషేకం.







**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 7.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంఘం గ్రామంలో ఉన్న భీమ లింగేశ్వర శివలింగం దగ్గర బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ ఆధ్వర్యంలో పాల్గొని.

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్ విమర్శించారు. మీడియాతో మాట్లాడుతూ మండల పరిధిలోని సంగెం గ్రామంలో గల మూసీ నది ఒడ్డున ఉన్న భీమలింగేశ్వర స్వామి ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ప్రధాని మోదీ పై చేసిన విమర్శలకు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు,రాష్ట్ర ముఖ్యమంత్రి సంగెం గ్రామాన్ని సందర్శించి ఇక్కడున్న శివయ్య దేవాలయం అభివృద్ధి కోసం రెండు కోట్ల రూపాయలు ప్రకటించడం జరిగిందని మూసి ప్రక్షాళన చేస్తానని మూసి నీరును సాగు తాగుకు ఉపయోగపడే విధంగా శుద్ధి చేస్తానని ప్రకటించడం జరిగిందని,ఇప్పటి వరకు ఏది కూడా జరగలేదని ఎద్దేవా చేశారు, మోడీ ప్రభుత్వాన్ని విమర్శించే బదులు ప్రభువు అభివృద్ధి పైన ఆలోచన చేయాలని, అభివృద్ధి చేసే దిశలో బిజెపి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని, రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలు గడిచిన అమలు చేయలేకపోయిందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీల అమలులో తమ పార్టీ ప్రజాపక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి కందుల తానేష్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు నాగేల్లి సుధాకర్ గౌడ్, బిజెపి మండల నాయకులు లోడే లింగస్వామి గౌడ్ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎలిమినేటి వెంకటేశం మందుల నాగరాజు ఎదురుగట్ల వెంకటేశం మందడి రంజిత్ రెడ్డి బుంగమట్ల మహేష్ కొత్త రామచంద్రం పబ్బు రమేష్ చెరుకు దానయ్య సంఘం గ్రామం నుండి బిజెపి పార్టీ నాయకులు గంగపురం శ్రీనివాస్ గంగపురం నరేష్ టి హెచ్ విస్తారి బి మహేష్ బి లింగస్వామి జే మహేష్ టీ మహేందర్ బొడిగె లింగస్వామి జి శంకర్ కే జయమ్మ పద్మ,మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సులోచన దశదినకర్మలో పాల్గొన్న మండల నాయకులు ప్రముఖులు.




**సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 7.**
మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ బొడ్డు సులోచన దశదినకర్మలో వివిధ పార్టీల మండల నాయకులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పలువురు మండల నాయకులు ఆమె చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల మండల నాయకులు గ్రామాల నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# విజయ డైరీ పార్లర్ ను ప్రారంభించిన.ఎమ్మెల్యే కుంభం.

పాల్గొన్న గుత్తా అమిత్ రెడ్డి.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 7.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో నూతనంగా ఏర్పాటుచేసిన విజయ డైరీ పార్లర్ ను విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డితో కలిసి భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శనివారం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయ డైరీ సేవలు పాల ఉత్పత్తి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని అన్నారు ప్రజలందరూ విజయ డైరీని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ డిప్యూటీ డైరెక్టర్ జి ప్రదీప్ మేనేజర్ మహేష్ ప్రొపరేటర్లు మల్లారెడ్డి కుషాల్ రెడ్డి మార్కెట్ చైర్మన్ భీమ నాయక్ జిల్లా నాయకులు చెరుకు శివయ్య గౌడ్ మండల నాయకులు పి వెంకటేశం సిహెచ్ సత్తిరెడ్డి గుడి చైర్మన్ మచ్చగిరిగుట్ట నరేష్ రెడ్డి ఉక్కుర్తి స్వామి పబ్బు సురేందర్ బి లింగయ్య గరిసె రవి బద్దం సంజీవరెడ్డి రైతులు తుమ్మల ఆగిరెడ్డి తుమ్మల మల్లారెడ్డి లింగారెడ్డి విజయ డైరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# త్యాగానికి ప్రతీక బక్రీద్





- జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రశాంతంగా ముగిసిన బక్రీద్ ప్రార్ధనలు
- స్థానిక పోలీస్ అధికారులకు ధన్యవాదాలు తెలియజేసిన ముస్లిం కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మొహమ్మద్ పాషా మియా టి.కాలేషా

**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా మండలం, జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో గల అన్ని ఈద్గాలలో బక్రీద్ ఈదుల్ జుహ ప్రార్ధనలు ప్రశాంతంగా ముగిశాయని జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు మహ్మద్ పాషామియా, కార్యదర్శి టి.కాలేషా శనివారం రోజు పంపిన పత్రిక ప్రకటనలో వెల్లడించారు. ది : 07-06-2025 న వెంకటేశ్వర కాలనీ లో గల పాత ఈద్గాలో షేక్ అహ్మద్, వికలాంగుల కాలనీ నయా ఈద్గాలో సయ్యద్ ముబషీర్ అలియాస్ అబ్బు, ఎం.డి. మునవర్, సయ్యద్, మౌలానా, అక్తర్, మోఇనుద్దీన్, అంబేద్కర్ నగర్ ఈద్గాలో ఎం. డి. ఉమర్ షరీఫ్, నూరుద్దీన్ అలియా అక్రమ్, మల్కారం ఈద్గాలో ఎం.డి. షాబుద్దీన్ అలియాస్ అబ్బు, ఫరానగర్ ఈద్గాలో ఎం.డి. కరం ఖాన్, అరుంధతి నగర్ ఈద్గాలో షేక్. సుల్తాన్, వై.యస్.ఆర్.నగర్ డంపింగ్ యార్డ్ ఈద్గాలో ఎం.డి .జావిద్ ఆధ్వర్యంలో బక్రీద్ ప్రార్ధనలు ఘనంగా నిర్వహించారని పేర్కొన్నారు. ప్రార్థనలు అనంతరం ఒకరినొకరు తమ అలింగనాలతో బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారని గుర్తుచేశారు. జవహర్ నగర్ లోని అన్నివర్గాల ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయుఆరోగ్యాలతో జీవించేలా కరుణించాలని అల్లాహుత అల్లా ను ప్రార్థించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ కోరిన వెంటనే అన్నిరకాల భద్రత చర్యలు చేపట్టి, ప్రశాంతంగా ప్రార్ధనలు జరిగేలా చూసిన పోలీసు అధికారులకు, పోలీసులకు ఈసందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన. ఎం.డి. పాషామియా, టీ. కాలేషతో పాటు కమిటీ సభ్యులు షేక్. హబీబ్, ఎం.డి. షఫీ, హకీమ్ ఖాన్ సాబ్, ఎం.డి. వహీద్ , సోహెల్, మోహిత్, మౌలానా అఫ్జల్ ఇస్మాయిల్ మస్తాన్ తదితరులు మతం కంటే గుణం గొప్పదని, ప్రేమ, పరమత సహనం, గౌరవ భావం గలిగి, సఖ్యతతో కలిసి మెలిసి మెలిగేలా అల్లా దీవెనలు ప్రతి ఒక్కరికి ఉండాలని అల్లాను ప్రార్థించారు.

# 100 రోజుల యాక్షన్ పనులలో భాగముగా తడి పొడి చెత్తను వేరు చేసే అవగాహన సదస్సు




**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ మునిసిపల్ పరిధిలోని పలు డివిజన్ల యందు డోర్ టు డోర్ చెత్త ను సేకరించి ప్రజలకు తడి చెత్తను పొడి చెత్తను వేరు చేస్తూ డస్ట్ బిన్స్ లో వేయగలరు అని అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ సందీప్ మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ సందీప్ మాట్లాడుతూ జవహర్ నగర్ ప్రజలందరూ తడి చెత్తను పొడి చెత్తను వేరువేరుగా డబ్బాల్లో వేసి చెత్త బండి వారికి ఇవ్వగలరని చెత్తని ఎక్కడ రోడ్లపై వేయకూడదని కాలానుగున రోగాల బారిన పడకూడదని గ్రామపంచాయతీ చెత్త బండ్లను.ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా జవహర్ నగర్ ప్రజలకు తెలియజేశారు

# త్యాగానికి ప్రతిరూపం బక్రీద్ వేడుకలు ఘనంగా

**జూన్ 07 ( సీ కే న్యూస్) చేగుంటద:**చేగుంట మండల కేంద్రంలో త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని చేగుంట జామ మసీదు ఇమామ్ మౌలానా అన్వార్ అన్నారు. శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా పట్టణంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి మాట్లాడారు. బక్రీద్ పండుగ ప్రవక్త ఇబ్రహీం,భక్తి భావాన్ని, విశ్వాసాన్ని,త్యాగ భవనాలను, సమాజానికి ప్రబోధిస్తుందన్నారు. ఈ పండుగ రోజున అల్లాకు ఇష్టమైన ఆచారం ఖుర్బానీ, ఇవ్వడం అని అన్నారు. పండుగలోని పరమార్థం జంతువులను బలివడమే కాదని, హృదయంలోని స్వార్థం, అహంకారం,భౌతిక ఆసక్తులను త్యాగం,చేసి అల్లాకు దగ్గరవడమే అన్నారు. స్తోమత ఉన్న ప్రతి ముస్లిం తన సంపాదనలో కొంత త్యాగం చేసి పేదల ఆకలి తీర్చడం మానవత్వాన్ని వెలుగులోకి తేవడమే అన్నారు. సామూహిక ప్రార్ధన అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని సోదర భావాలు వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు బక్రీద్ సందర్భంగా పలు రాజకీయ పక్షాల నాయకులు ఈదుగా వద్ద ముస్లిం సోదరులకు స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు. సామూహిక ప్రార్థనల ఏర్పాట్లను, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి ఆదేశానుసారం ఎస్ ఐ 2, పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సదర్ షకీల్, రహీమోద్దీన్, జాలిల్,తదితరులు పాల్గొన్నారు



# కంబాలపూర్ లో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు

- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవికి కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామస్తులు



శ్రీరంగాపూర్: సి కే న్యూస్ శ్రీరంగాపూర్ మండల పరిధిలోని కంబాలపూర్ గ్రామంలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటుకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఎంపీ మల్లు రవిల సహకారంతో గ్రామానికి ఐమాక్స్ లైట్లు మంజూరు అయ్యాయి ఈ మేరకు గ్రామ బస్టాండ్ వద్ద స్తంభాన్ని ఏర్పాటు చేసి త్వరలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో బీరం రాజశేఖర్ రెడ్డి కంబాలాపూర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అనాథ వృద్ధురాలి అంతిమ సంస్కారాలకు ఆసరాగా సురక్ష సేవా సంఘం..

- అంతిమ సంస్కారాలకు 12 వేల రూపాయల ఆర్థిక సహాయం..



ఎల్బీనగర్/ అబ్దుల్లాపూర్మెట్, జూన్ 07 సి కే న్యూస్ బీహార్ నుండి పొట్టకూటి కోసం హైదరాబాద్ కి వలస వచ్చి అబ్దుల్లాపూర్మెట్ జన్నారం (%జీచీచీఖ=వీ%) కాలనీ లో నివాసం ఉంటున్న సుశీల దేవి (75) తన కుమారులు తో ఉండేది. ఇటీవల కాలం లో పిల్లలు కూడా దూరం అవడంతో ఒంటరిగా జీవనం సాగిస్తుంది. ఈ మధ్యన అనారోగ్యంతో అస్వస్థతకు గురై ఆసుపత్రిలో శనివారం ఉదయం మరణించింది. స్థానికుల సమాచారంతో విషయం సురక్ష కి సమాచారం రావడంతో వెంటనే స్పందించిన సురక్ష గ్రూపు సభ్యులు నుండి విరాళాలు సేకరించి అంత్యక్రియలకు సరిపడా 12 వేల రూపాయలను మృతురాలి బంధువులు కు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సురక్ష సేవా సంఘం సభ్యులు, స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఫెర్టిలైజర్ షాపులలో నకిలీ విత్తనాలు విక్రయిస్తే సహించేది లేదు..

- మండల వ్యవసాయ అధికారి ఆర్ రవినాథ్..
- పలు షాపుల్లో తనిఖీలు....



యాచారం జున్ 7 సి కే న్యూస్ :ఫెర్టిలైజర్ షాపులలో రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని మండల వ్యవసాయ అధికారి ఆర్ రవినాథ్ హెచ్చరించారు. శనివారం మండల పరిధిలోని వివిధ ఫెర్టిలైజర్ షాపులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విత్తనాలు ఎరువులు తీసుకున్న ప్రతి ఒక్కరికి షాప్ యజమానులు రసీదులు ఇవ్వాలని తెలిపారు. రైతులు కూడా కచ్చితంగా రసీదులు తీసుకోవాలని పేర్కొన్నారు. రైతులను నమ్మించి నకిలీ విత్తనాలు విక్రయిస్తే వారిపై చట్టపరంగా చర్యలు ఉంటాయని తెలిపారు. నాణ్యమైన విత్తనాలు నాణ్యమైన ఎరువులు నాణ్యమైన మందులు రైతులకు ఇవ్వాలని తెలిపారు. నకిలీ విత్తనాలు విక్రయించి రైతులను నష్టపోయే విధంగా చేస్తే వారి షాపులను సీజ్ చేస్తామని తెలిపారు. పత్తి విత్తనాలు కొనే రైతులు తగిన జాగ్రత్తలు తీసుకొని విత్తనాలు తీసుకోవాలని తెలిపారు. విత్తనాల కొనుగోలు విషయంలో ఎలాంటి సమస్యలు మాత్రం దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ షాప్ ల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతిరూపం బక్రీద్ వేడుకలు



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :ఆత్మకూర్ మండల కేంద్రంలో త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని మసీదు ఇమామ్ మసూద్ అన్నారు. శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా ఆత్మకూర్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మాట్లాడారు. బక్రీద్ పండుగ ప్రవక్త ఇబ్రహీం,భక్తి భావాన్ని, విశ్వాసాన్ని,త్యాగ భవనాలను, సమాజానికి ప్రబోధిస్తుందన్నారు. ఈ పండుగ రోజున అల్లాకు ఇష్టమైన ఆచారం ఖుర్బానీ, ఇవ్వడం అని అన్నారు. పండుగలోని పరమార్థం జంతువులను బలివడమే కాదని, హృదయంలోని స్వార్థం, అహంకారం,భౌతిక ఆసక్తులను త్యాగం,చేసి అల్లాకు దగ్గరవడమే అన్నారు. స్తోమత ఉన్న ప్రతి ముస్లిం తన సంపాదనలో కొంత త్యాగం చేసి పేదల ఆకలి తీర్చడం మానవత్వాన్ని వెలుగులోకి తేవడమే అన్నారు. సామూహిక ప్రార్థన అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని సోదర భావాలు వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు బక్రీద్ సందర్భంగా పలు రాజకీయ పక్షాల నాయకులు ఈదుగా వద్ద ముస్లిం సోదరులకు స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు. . ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మసీదు సదరు ఎండి అజీముద్దీన్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు

# పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, (వెంకటేష్)జూన్ 07,టేకులపల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం శనివారం బోడు కొత్తూరు గ్రామంలో పాస్టర్ ఫెలోషిప్ పాస్టర్ పుష్ప రాజ్ చర్చి నందు జరిగింది. ఈ సమావేశంలో ముందుగా పాత కమిటీని రద్దు పరచి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ టేకులపల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ గా పాస్టర్ జి రాజు రామ్ చందర్. జనరల్ సెక్రెటరీగా పాస్టర్ తవుడోజు బోయాజ్. వైస్ ప్రెసిడెంట్ గా పాస్టర్ ఉండం నరేష్. జాయింట్ సెక్రటరీగా పాస్టర్ ఎం మార్కు. కోశాధికారిగా పాస్టర్ జి తిమోతి. కార్యవర్గ సభ్యులుగా పాస్టర్ బి అబ్రహం. సిస్టర్ కె స్వతంత్ర .గౌరవ సలహాదారులుగా పాస్టర్ ఎన్ దావీదు ను ఎన్నుకోవడం జరిగింది. మండలంలోని సంఘాలను అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తామని. ప్రభుత్వ పథకాలు ఇందిరమ్మ ఇల్లు. ఇంటి స్థలాలు ఇచ్చి మంజూరు చేయాలని. క్రైస్తవ సమావేశ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయగలరని ప్రభుత్వాన్ని కోరుతూ. క్రైస్తవ సమాధుల స్థలం మండలంలో కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాన్ రాజ్ పాస్టర్ దయాకర్ పాస్టర్ వి మార్కు పాస్టర్ పిల్లి అబ్రహం ఆంధ్రయ సిల్వరాజు తదితరులు పాల్గొన్నారు

# బీర్ల ఐలన్న జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఓ బి సి మండల అధ్యక్షులుఉప్పలయ్య గౌడ్

సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల%శీ %ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత,పేదల పెన్నిధి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న కు 50 వ జన్మదిన శుభాకాంక్షలు తెల్పిన ఆత్మకూరు మండల కాంగ్రెస్ ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్.అనంతరం శాలువతో సత్కరించి కేకు కట్ చేసి ఆయనకు తినిపించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# తురుబాక బ్రిడ్జి నిర్మాణం కోసం 2.70 కోట్లు నిధులు మంజూరు.




## చేసినందుకు ధన్యవాదాలు భద్రాచలం మండల కాంగ్రెస్ నాయకులు..

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 07,భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తురుబాక బ్రిడ్జి నిర్మాణం కొరకు 2.70 కోట్లు రూపాయలు నిధులు, కూనవరం రోడ్ లోని కరకట్ట మరియు నేషనల్ హైవే నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు బట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావుకి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకి భద్రాచలం నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన మండల కాంగ్రెస్ నాయకులు రత్నం రమాకాంత్ , బొంబోతుల రాజీవ్, అరికెల తిరుపతిరావు, పెద్దినేని శ్రీనివాస్, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, తాళ్ళ రవి, చుక్కా సుధాకర్, చెగొండి శ్రీనివాస్, ఎండి జిందా, పుల్లగిరి నాగేంద్ర, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గాడి విజయ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆకుల వెంకట్, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి మాచినేని భాను, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పూలు పండ్ల కార్యక్రమానికి హాజరైన మాజీవ్యవసాయ శాఖ మంత్రి

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన %ూచీ=

పెబ్బేర్: సీ కే న్యూస్ పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని కథాలయ్య శ్రీమతి సరస్వతి ల కుమార్తె జ్యోత్స్న అభివర్ధన్ ల ఎంగేజ్ మెంట్ (పూలు పండ్లు) శుభ కార్యక్రమంలో పాల్గొన్న వనపర్తి అభివృద్ధి ప్రదాత , మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అక్షింతలు వేసి ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు .పట్టణ కేంద్రం లోని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మున్సిపల్-కో ఆప్షన్ %వీణ% ఫరీదబేగంమజీద్ ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.కార్యక్రమం లో మండల అధ్యక్షులు వనం రాములు దిలీప్ రెడ్డి ముఖ్య నాయకులు కర్రె స్వామి, పెద్దింటి వెంకటేష్ ,వడ్డె ఈశ్వర్, సాయి, ఎల్లయ్య, %ఖ% బాలస్వామి, మధు, సోషల్ మీడియ కన్వీనర్ వడ్డె రమేష్, మొగిలయ్య, వల్లపు రెడ్డి సాయిరెడ్డి, సహదేవ్ జూదం వెంకటేష్, శాంతయ్య,



రాము, సీను, మన్యం, సందీప్, మూర్తి ,వసంత్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతిలో భూ మిత్ర ఆప్షన్

తెలంగాణలో భూ భారతి పోర్టల్ అందుబాటులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే పలు మండలాల్లో సేవలు ప్రారంభమయ్యాయి. అయితే ఈ కొత్త పోర్టల్ లో 'భూమిత్ర' అనే కొత్త సర్వీస్ అందుబాటులోకి వచ్చింది. రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.తెలంగాణలో వ్యవసాయ భూముల నిర్వహణకు భూ భారతి పోర్టల్ అందుబాటులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే పలు మండలాల్లో ఈ సేవలు ప్రారంభమయ్యాయి. దీని ఆధారంగానే రిజిస్ట్రేషన్ల ప్రక్రియతో పాటు పలు సేవలు అందుతున్నాయి.తాజాగా ఈ పోర్టల్ కు సంబంధించి ప్రభుత్వం మరో కొత్త అప్డేట్ ఇచ్చింది. పోర్టల్ లో భూ మిత్ర ఆప్షన్ అందుబాటులోకి వచ్చినట్లు తెలిపింది. ఈ ఆప్షన్ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సేవలను పొందవచ్చు.ఆ ఆప్షన్ ద్వారా%ෆ% భూ భారతిలో యూజర్లు అడిగే ప్రశ్నలకు అప్పటికప్పుడు సమాధానమిచ్చేలా ఈ చాట్ బాట్ పని చేస్తుందని ప్రభుత్వం తాజాగా వెల్లడించింది.రైతులు ప్రాథమికంగా ఇచ్చే వివరాలతో సరైన సమాచారం ఇవ్వడానికి ఈ భూ మిత్ర ఉపయోగపడుతుందని ప్రభుత్వం వెల్లడించింది. హెల్ప్ డెస్క్ కింద ఈ చాట్‌బాట్(భూ మిత్ర)ను వినియోగించనున్నారు.ప్రాసెస్ ఇలా%ෆ.

%ఈ సేవలను పొందటానికి ముందుగా https://bhubharati.telangana.gov (తెలంగాణ భూ భారతి) వెబ్ సైట్ లోకి వెళ్లాలి. హెూం పేజీలో చివర్లో కనిపించే భూమిత్ర ఆప్షన్ పై క్లిక్ చేయాలి. ప్రాథమికంగా ఇక్కడ కొన్ని ప్రశ్నలు ఉంటాయి.. అవి కాకుండా ఇంకా ఏమైనా ప్రశ్నలు కూడా అడగొచ్చు. టైప్ చేసి సెండ్ చేస్తే%ෆ% వెంటనే మీకు రిప్లే వస్తుంది. తద్వారా భూముల వివరాలు, లావాదేవీల నిర్వహణలో వచ్చే




సందేహాలను నివృత్తి చేసే అవకాశం ఉంటుంది.ఇక తెలంగాణ ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భూ భారతి పోర్టల్ లో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, ఆర్ఓఆర్ కరెక్షన్, నాలా, అప్పీల్, భూముల వివరాలు, భూముల మార్కెట్ విలువ, నిషేధిత భూములు, ఈ చలాన్ అప్లికేషన్ స్టేటస్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ వివరాలను తెలుసుకునే సేవలు అందుబాటులో ఉండేలా రూపకల్పన చేశారు. వీటి ఆధారంగా సులభంగా భూ వివరాలను పొందవచ్చు.భూ భారతి పోర్టల్ సమస్యలు, విచారణ కోసం టోల్ ఫ్రీ నెంబర్ ను తెలంగాణ సర్కార్ అందుబాటులోకి తీసుకువచ్చింది. పోర్టల్ లో తలెత్తే సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు వీలుగా 9140 – 29313999 నెంబర్ ను ప్రారంభించింది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య భూ భారతి టోల్ ఫ్రీ నెంబర్ సేవలను పొందవచ్చు.

# రోహిణి తర్వాత మాడు పగులుతోంది...

రోహిణి కార్తె తన ప్రభావాన్ని చూపుతుంది. అకాల వర్షాలు, నైరుతి రుతు పవనాలు ముందుగానే రావడంతో ఈ ఏడాది రోహిణి కార్తెను తప్పించుకున్నట్లే అనుకున్నప్పటికీ కానీ రివర్స్ కొడుతుంది. నైరుతి రుతుపవనాల గమనం మందగించింది. దీంతో ఉక్కపోతతో పాటు గరిష్టంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వర్షాలు పడటం వల్ల మరింత ఉక్కపోత, తీవ్ర స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయి. నిన్న మొన్నటి వరకూ చల్లటి వాతావరణంతో ఉన్న రెండు తెలుగు రాష్ట్రాలు ఇప్పుడు వేడిమితో ఉడికెక్కిపోతున్నాయి. మరో వారం రోజుల పాటు ఇలాంటి వాతావరణం కొనసాగుతుందని వాతావరణ కేంద్రం అధికారులు స్పష్టం చేశారు. పగటి వేళ గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని చెబుతున్నారు.ఆంధ్రప్రదేశ్ లో పగటి ఉష్ణోగ్రతలు నలభై డిగ్రీలు దాటే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. గరిష్టంగా రెండు నుంచి మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని తెలిపింది. నైరుతి రుతుపవనాలు చిన్న బ్రేక్ తీసుకున్నట్లు కనపడుతుంది. మళ్లీ రెండు తెలుగు రాష్ట్రాలు వేడెక్కాయి. దక్షిణ భారతదేశంతో పాటు ఈశాన్య రాష్ట్రాల వద్ద నైరుతి రుతుపవనాల కదలికలు ఆగిపోయినట్లు వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ ప్రభావంతో పగటి వేళ గరిష్టంగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండమే నైరుతి రుతుపవనాల కదలికలు నిలిచిపోయినట్లు వాతావరణ కేంద్ర తెలిపింది. ... అందువల్లనే పొడిగాలులతో పాటు ఉక్కపోత ఎక్కువగా ఉంటుంది. అయితే మరో వారం రోజుల పాటు ఇలాంటి పరిస్థితులుంటాయని వాతావరణ కేంద్రం తెలిపింది. తెలంగాణలోనూ అనేక ప్రాంతాల్లో నలభై డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ప్రధానంగా నల్లగొండ, ఖమ్మం, మహబూబ్ నగర్, కరీంనగర్, ఆదిలాబాద్ ప్రాంతాల్లో అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని చెప్పింది. అయితే కొన్ని జిల్లాల్లో తేలికపాటి వర్షాలు పడతాయని కూడా వాతావరణ కేంద్రం తెలిపింది. పగటి వేళ గరిష్ట ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు సాయంత్రానికి చిరుజల్లులు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది. దీంతో విద్యుత్తు వాడకం పెరిగింది. ఏసీ, ఫ్యాన్ల వాడకం కూడా గత మూడు రోజుల నుంచి పెరిగిందని ట్రాన్స్ కో అధికారులు తెలిపారు.

# ఔట్సోర్సింగ్ ఉద్యోగుల బతుకులు మారేనా!

**గోదావరిఖని :** తెలంగాణ రాష్ట్రంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల బతుకులు మారేనా ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరి ఒక తాటి మీదికి తెచ్చి వారికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ ఉద్యోగ భద్రత కలిగిస్తానని ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు భరోసా కల్పించారు. కానీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పట్టించుకోవడంలేదని ఉద్యోగులు మనోవేదన గురి అవుతున్నారు.

**ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్.**

ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా ఉద్యోగ భద్రత తో పాటు కుటుంబ సభ్యులందరికీ ఇ. స్. ఐ, పిఎఫ్ వంటి సదుపాయాలు వర్తిస్తాయి. అలాగే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వలన జీతభత్యాలు కూడా పెరుగుతాయని, ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ఆంధ్రప్రదేశ్లో అక్కడి ప్రభుత్వం ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వలన వారికి ఉద్యోగ భద్రత తో పాటు అక్కడి ప్రభుత్వం అన్ని సదుపాయాలు అందిస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం కూడా ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఆదుకోవాలని ఔట్సోర్సింగ్ ఉద్యోగులంతా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేడుకుంటున్నారు.

**ప్రభుత్వ కార్యాలయంలో అవుట్సోర్సింగ్ ఉద్యోగులబెట్టి చాకిరి శ్రమదోపిడి.**

ప్రభుత్వ కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులే వారితో రోజు 14 గంటలు పని చేయించుకుంటూ చెమదోపిడి గురి అవుతున్నారు. . ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో సమయపాలన లేకుండా పై అధికారులు వారితో పని చేయించుకోవడం కాకుండా వారిని సూటి పోటీ మాటలతో చులకనగా చూడడం వివిధ ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పై అధికారులతో మానసిక వేదన గురవుతున్నారని అంటున్నారు.

**ఔట్సోర్సింగ్ ఉద్యోగుల బతుకులు మారేనా!**

తెలంగాణ రాష్ట్రంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంవత్సరాలకు కొద్ది చాలీచాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల బతుకులు మారుతాయా! మాకు రోజులు వస్తాయా అంటూ ఉద్యోగులు ఎదురుచూస్తున్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద మనసు తో ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఆదుకోవాలని ఉద్యోగులంతా వేడుకుంటున్నారు.

**రాష్ట్ర ప్రభుత్వం ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఆదుకోవాలి.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఏజెన్సీ విధానాన్ని రద్దుచేసి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. వివిధ ప్రభుత్వ కార్యాలయంలో సుమారు 4 లక్షలకు పైన విధులు నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఔట్సోర్సింగ్ ఉద్యోగులను వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కొని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏజెన్సీ విధానాన్ని రద్దుచేసి ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసి వారిని ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యం



పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి మండలంలోని అటవీ గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. కమలాపూర్, నాగారం, ఆజంనగర్, నందిగామ, పంబాపూర్, దూదేకులపల్లి, గొల్లబుద్ధారం, రాంపూర్, ఆముదాలపల్లి, కొంపల్లి, గుడాడ్ పల్లి, గొర్లవీడు, వజినేపల్లి, నేరేడుపల్లి, ఎస్.యం కొత్తపల్లి, మోరంచపల్లి, శ్యాంనగర్ గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరీ పత్రాలను జిల్లా హౌసింగ్ పీడీ లోకీలాల్ ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సభా వేదికలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన బాగుంటుందన్నారు. గత పాలకులు ఎమ్మెల్యే నివాసాలు, ప్రభుత్వ భవనాల మీద పెట్టిన శ్రద్ధ పేద ప్రజల ఇండ్లపై పెట్టలేదని, పేద ప్రజల సొంతింటి కలను విస్మరించిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వం రూ.22 వేల 500 కోట్ల రూపాయలను పేద ప్రజల సొంతింటి కల కోసం ఈ సంవత్సరం కేటాయించిందని, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం అజెండాగా పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, ఎక్కడ లంచాలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాజకీయపార్టీలకు అతీతంగా పేద, నిరుపేదలకు మొదటి విడతలో నిరోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతీ రూపాయి కూడా పేదలకు ఉపయోగపడాలని తాము ప్రయత్నిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులు పలువురు మాట్లాడుతూ... గత పదేళ్లుగా సొంతింటి కోసం అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ తమకు ఇళ్లు మంజూరు కాలేదని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహాయంతో తమకు ఇండ్లు మంజూరు కావడం సంతోషంగా ఉందని పలువురు మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.

**కమలాపూర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమ పోస్టర్ ను విడుదల చేసిన ఎమ్మెల్యే..**

రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు విద్యాశాఖ ఈరోజు నుండి 19వ తేదీ వరకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కాగా, ఆ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కమలాపూర్ గ్రామంలో ఆవిష్కరించారు. ఈ నెల 19వరకు ఒక్కో రోజు ఒక్కో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఆ కార్యక్రమాలను విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి లోకేష్

త్యాగం, అనురాగం, దాన గుణాలను పెంపొందించే పండుగ ఈద్ అల్ అదా (బక్రీద్) సందర్భంగా మంత్రి లోకేష్ అందరికీ శుభాకాంక్షలు తెలియజేసారు. నిస్వార్థమైన ఆత్మీయ అనుబంధాలను వ్యాపింపజేయడమే బక్రీద్ పండుగ ముఖ్యోద్దేశం. బక్రీద్ పండుగ సందర్భంగా ప్రవక్త ఇబ్రహీం త్యాగ నిరతిని స్మరించుకుందామని అయన అన్నారు.

## చంద్రపల్లిలో బడిబాట కార్యక్రమం



తాండూర్ మండలంలోని చంద్రపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శనివారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరిగి, 5 సంవత్సరాలు పైబడిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు, నాణ్యమైన విద్య, మరియు మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వారు తల్లిదండ్రులకు వివరించారు.ఈ కార్యక్రమం వల్ల గ్రామంలో విద్య కోసం ప్రజలలో మరింత ఆసక్తి పెరిగింది, మరియు ప్రభుత్వ పాఠశాలలకు ఉన్న విద్యార్థుల సంఖ్య పెరగాలని ఆశించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శారద,పాఠశాల చైర్మన్ పెండ్యాల చంద్రకళ,పిల్ల తల్లిదండ్రులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్.. ఎమ్మెల్యే గండ్ర

ఈద్ ఉల్-అధా (బక్రీద్) పర్వదినం సందర్భంగా శనివారం ముస్లిం సోదరులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని బాంబులగడ్డ, గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని ఈద్గా లల్లో జరిగిన బక్రీద్ వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... త్యాగానికి, సహనానికి, భక్తి విశ్వాసాలకు బక్రీద్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. శాంతి, కరుణ, సహనం, సామరస్యం, ఐకమత్యం, సోదరభావం స్ఫూర్తితో ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా భాగస్వామ్యం, దానధర్మం, గౌరవం, అవసరమైన వారికి సాయం చేయడం బక్రీద్ పండుగ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని సందేశాన్ని బక్రీద్ తెలుపుతుందన్నారు. బాంబులగడ్డ, చెల్పూర్ ఈద్గా లల్లో వివిధ అభివృద్ధి పనులకు ప్రత్యేకంగా నిధులు విడుదల చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజాప్రతినిధులు, ముస్లిం పెద్దలు, ముస్లిం సోదరులు ఉన్నారు.

## శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

శ్రీనగర్ కాలనీ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయానికి నూతన కమిటీని దేవాదాయశాఖ ప్రకటించిన నేపథ్యంలో కమిటీ సభ్యులు స్వామివారి సన్నిధిలో ప్రమాణ స్వీకారం చేశారు. 15 మంది సభ్యులతో కూడిన కమిటీని దేవాదాయ శాఖ ప్రకటించినట్లు ఆలయ ఈవో శ్రీనివాసశర్మ తెలిపారు. సభ్యులతో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ మధు ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కమిటీ సభ్యులుగా ఎన్. దినేష్ కుమార్, ఉన్నం సుబ్బారావు, గొంటి నర్సింగ్యాదవ్, గొట్టిపర్తి శరత్ బాబు, సిపిరి అర్జున్ యాదవ్, జి.కళ్యాణి, కటకం రాజేష్, యల్వర్తి జగదీష్, మోట విజయ్కుమార్, కె. లక్ష్మణ్, ఎక్స్ అఫిషియో మెంబర్ ఆలయ ప్రధాన అర్చకులు మురళీధర శర్మ నియమితుల య్యారు. త్వరలోనే అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేసుకుంటుమని కమిటీ సభ్యులు తెలిపారు.

## తాండూరులో ఘనంగా బక్రీద్ వేడుకలు

త్యాగానికి ప్రతీకగా భావించే బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఆనందోత్సవాలతో నిర్వహించుకున్నారు. బక్రీద్ పర్వదినం పురస్కరించుకుని తాండూరు నియోజకవర్గంలోని ఈద్గాల్లో వారు ప్రత్యేక ప్రార్థనలు చేసి, బక్రీద్ విశిష్ఠత గురించి వివరించారు.

ఈద్ – ఉల్ – జిహా (బక్రీద్) సందర్భంగా తాండూరు పట్టణంలోని చెనెగేషపూర్ ఈద్గాకు ముస్లీంలు తరలి వచ్చి సామూహిక ప్రార్థనలు చేశారు. చిన్నా పెద్ద తేడా లేకుండా సామూహిక ప్రార్థనలకు హాజరయ్యారు. చెనెగేషపూర్ రోడ్డులోని ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, స్థానిక మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్‌లు ముస్లింలను ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# ఫ్యాన్ పార్టీలో కలకలం

అధికారంలో లేనప్పుడు గుర్తింపును నేతలు కోరుకుంటారు. ఈసారి అధికారంలోకి వస్తే ఖచ్చితంగా మంత్రి పదవి దక్కుతుందని భావిస్తారు. గతంలో తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉండగా యాక్టివ్ గా ఉన్న నేతలకు ఈసారి చంద్రబాబు కేబినెట్ లో ఎక్కువ మందికి అవకాశం దక్కిందంటారు. నిమ్మల రామానాయుడు, సవిత, హెూమంత్రి వంగలపూడి అనిత, డోలా బాల వీరాంజనేయ స్వామి, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవికుమార్, టీజీ భరత్ లాంటి వారికి చంద్రబాబు మంత్రివర్గంలో అవకాశం ఇచ్చారు. వీరంతా కేవలం గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు యాక్టివ్ గా ఉండి, అనేక కేసులు ఎదుర్కొనడమే కాకుండా తెగించి పోరాటం చేయడమే కాకుండా పార్టీ కార్యకర్తలకు అండగా నిలబడాలనే ఈ అవకాశం ఇచ్చారు.

**పోరాడిన వారికి...**

సామాజికవర్గాలను కొంత తూకం పాటించినా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోరాడిన వారికి ఖచ్చితంగా అధికారంలోకి వస్తే ప్రాధాన్యత దక్కుతుంది. అది రాజకీయాలను గమనిస్తున్న వారికి ఎవరికైనా తెలుసు. కానీ వైసీపీలో మాత్రం నేతలు అలా యాక్టివ్ గా ఉండేందుకు ఎవరూ ప్రయత్నించడం లేదు. అధికారంలోకి వచ్చినా తమకు మంత్రి పదవి అవసరం లేదన్న భావనలో ఉన్నట్లుంది. కొందరు మాత్రమే యాక్టివ్ గా ఉంటున్నారు. ఆర్కే రోజా, అంబటి రాంబాబు, పేర్ని నాని, కారుమూరి నాగేశ్వరరావు, గుడివాడ అమర్ నాథ్, భూమన కరుణాకర్ రెడ్డి లాంటి వాళ్లు మాత్రమే యాక్టివ్ గా ఉంటున్నారు. మిగిలిన వారు పెద్దగా కనిపించడం లేదు. అంతే కాదు పార్టీ పిలుపు నిచ్చిన పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం మినహా వారి భాగస్వామ్యం అంతగా లేదు.

**నేతల పెర్ ఫార్మెన్స్ చూసి...**

ఇప్పుడ వైసీపీ అధినేత జగన్ ఈ విషయంలో ఒకింత సీరియస్ గానే ఉన్నారని తెలిసింది. అన్ని నియోజకవర్గాల నుంచి నేతల పెర్ ఫార్మెన్స్ పై నివేదికలను తెప్పించుకుంటున్నట్లు సమాచారం. ఇటీవల అంటే జూన్ 4వ తేదీన వైఎస్ జగన్ ఏపీ వ్యాప్తంగా వెన్నుపోటు దినంగా నిర్వహించాలని పిలుపు నిచ్చారు. కానీ అందులో కొందరు నేతలు అలా వచ్చి ఇలా వెళ్లారని తెలిసింది. కేవలం పది మంది వరకూ నేతలు మాత్రమే బాగా కష్టపడి కార్యకర్తలను సమీకరించడంలో కానీ, జనంలోకి తమ కార్యక్రమాన్ని తీసుకెళ్లడంలో సక్సెస్ అయ్యారని వైఎస్ జగన్ కు నివేదికలు అందినట్లు తెలిసింది. మిగిలిన వారు కొందరు అసలు కార్యక్రమంలో పాల్గొనకుండా తమ ముఖ్య అనుచరులచేత మమ అనిపించి ఫొటోలు కేంద్ర కార్యాలయానికి పంపినట్లు పసిగట్టారు.

**ఈసారి అధికారంలోకి వస్తే...**

దీంతో మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే ఈసారి కష్టపడిన నేతలకు మాత్రమే కేబినెట్ లో స్థానం కల్పించే అవకాశముందన్న ప్రచారం ఊపందుకుంది. అయినా నేతలు మాత్రం కేసులకు భయపడి బయటకు రావడం లేదు. 175 నియోజకవర్గాల్లో కేవలం ఇరవై నుంచి పాతిక నియోజకవర్గాల్లోనే నేతలు యాక్టివ్ గా ఉన్నట్లు వైసీపీ అధినేతజగన్ కు అందిన నివేదికలలో తేలిందని తెలిసింది. ఈ నివేదికలను చూసిన జగన్ కూడా ఒకింత ఆశ్చర్యం వ్యక్తం చేశారట. రాయలసీమ ప్రాంతంలో కూడా కొందరు నేతలు బయటకు రాకపోవడంపై జగన్ సీరియస్ గా ఉన్నట్లు తెలిసింది. వారిని పిలిచి క్లాస్ పీకాలా? లేక ప్రత్యామ్నాయంగా మరొక నేతకు నియోజకవర్గ బాధ్యతలను అప్పగించాలన్న దానిపై ఆలోచిస్తున్నారని పార్టీ సీనియర్ నేత ఒకరు చెప్పారు.

# ‘చక్కని గుండె’ కోసం అమెరికా హార్ట్ అసోసియేషన్ సూచిస్తున్న ఆహారం

## గుండె జబ్బుల విషయంలో ఆహారం కీలక పాత్ర

## కొన్ని రకాల ఆహారంతో రక్తపోటు, కొలెస్ట్రాల్ ముప్పు

## నాలుగు రకాల డైట్ నమూనాలను వెల్లడించిన యూఎస్ సంస్థ



తీసుకునే ఆహారం, జీవనశైలి గుండెపై ఎంతో ప్రభావం చూపిస్తాయి. నేడు గుండె జబ్బులు పెరిగిపోవడానికి ఆహారం విషయంలో సరైన నియమాలు పాటించకపోవడం ప్రధాన కారణం కాగా, సరైన నిద్ర లేకుండా, శారీరక వ్యాయామం లేని జీవన విధానం కూడా ప్రభావం చూపిస్తోంది. మరి ఈ క్రమంలో గుండెకు హాని చేయని ఆహారం ఏది? అన్న సందేహం ఎక్కువ మందికి వస్తుంటుంది. ఎందుకంటే ఆహారం విషయంలో ఒక్కొక్కరు ఒక్కో రకంగా చెబుతుండడంతో పెద్ద అయోమయం నెలకొంది. అందుకే అమెరికన్ హార్ట్ అసోసియేషన్ గుండె జబ్బుల రిస్క్ ను తగ్గించే పలు రకాల డైట్ వివరాలను విడుదల చేసింది.

**ఆహారం పాత్ర**

గుండె జబ్బుల విషయంలో ఆహారం పాత్ర కచ్చితంగా ఉంటుంది. మనం తీసుకునే ఆహారం రక్తపోటు నియంత్రణపై ప్రభావం చూపిస్తుంది. రక్తంలో కొలెస్ట్రాల్ ను పెంచుతుంది. ఈ రెండూ గుండె జబ్బులకు కారణమయ్యే పెద్ద సమస్యలు. కనుక రక్తపోటు, కొలెస్ట్రాల్ ను పెంచని ఆహారానికి ప్రాధాన్యం ఇవ్వాలి.

**డాష్ డైట్**

డాష్ అంటే.. డైటరీ అప్రోచెస్ టు స్టాప్ హైపర్ టెన్షన్. రక్తపోటును నియంత్రణలో ఉంచేందుకు రూపొందించిన ఆహార నమూనా ఇది. ఉప్పు తక్కువగా ఉన్న ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, తృణ ధాన్యాలను తీసుకోవాలి. పాల ఉత్పత్తులు తీసుకోవచ్చు కానీ తక్కువ ఫ్యాట్ ఉండేవి ఎంపిక చేసుకోవాలి. లీన్ ప్రొటీన్ తీసుకోవాలి.

**పెస్కాటేరియన్ డైట్**

ఇది శాకాహారం. పండ్లు, కూరగాయలు, నట్స్, సీడ్స్, తృణ ధాన్యాలు, డైరీ ఉత్పత్తులను ఈ ఆహారంలో భాగంగా తీసుకోవచ్చు. మీట్, చికెన్ కు దూరంగా ఉండాలి. కావాలంటే చేపలను తీసుకోవచ్చు.

**మెడిటెర్రానియన్ డైట్**

ఇది మంచి సమతులాహారం. ఆరోగ్యకరమైన ఆహారంగా దీనికి గుర్తింపు కూడా లభించింది. మొక్కల ఆధారిత ఆహారం ఇది. తృణ ధాన్యాలు, కూరగాయలు, పండ్లు, నట్స్, మూలికలు, దినుసులు, పప్పు ధాన్యాలను ఇందులో భాగంగా తీసుకోవాలి. యుగర్ట్, చీజ్, చికెన్, గుడ్లను పరిమితంగా తీసుకోవచ్చు.

**లాక్టో ఓవో వెజిటేరియన్ డైట్**

మొక్కల ఆధారిత ఆహారానికితోడు డైరీ ఉత్పత్తులు, గుడ్లను ఇందులో తీసుకోవచ్చు. గుడ్లు మినహా చికెన్, చేపలు, మీట్ ను కూడా తీసుకోకూడదు.

# డయాబెటిస్ ఉన్న వారు పుచ్చకాయ తినొచ్చా..?

## పుచ్చకాయలో గ్లైసిమిక్ ఇండెక్స్ కొంచెం ఎక్కువే

## అయినా 92 శాతం నీరు, మిగిలినది ఫైబర్

## విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ, కేలరీలు తక్కువ

## మోస్తరుగా తీసుకుంటే ఆరోగ్య ప్రయోజనాలు





వేసవిలో ఎక్కువ మంది ఇష్టంగా తినే పండ్లలో పుచ్చకాయ కూడా (వాటర్ మెలాన్) ఒకటి. రుచితో పాటు అధిక శాతం నీరు ఉండే పుచ్చకాయ పోషకాల నిలయం. పుచ్చకాయలో సహజ చక్కెర పరిమాణం అధికంగా ఉంటుంది. దీంతో దీన్ని డయాబెటిస్ సమస్యతో బాధపడుతున్న వారు తినొచ్చా? అన్న సందేహం వస్తుంటుంది. దీనికి నిపుణులు పరిమితంగా తినొచ్చని సూచిస్తున్నారు. వాటర్ మెలాన్ లో కేలరీలు తక్కువగా ఉంటాయి. విటమిన్ ఏ, సీ, ఫైబర్ ఉండడం అనుకూలం. లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ కూడా లభిస్తుంది. ఇది కేన్సర్, గుండె జబ్బుల నుంచి రక్షణనిచ్చే యాంటీ ఆక్సిడెంట్. పుచ్చకాయలో 92 శాతం నీరే ఉంటుంది. మిగిలినది ఫైబర్. కనుక పండ్లలో ఇదొక మంచి ఎంపిక అవుతుంది. అధిక నీటి పరిమాణం వల్ల వేసవిలో శరీరంలో తగినంత నీటి పరిమాణం ఉండేందుకు ఈ పండు అనుకూలిస్తుంది. ఇందులో ఫొలేట్, పొటాషియం, ఫైటో కెమికల్స్, మినరల్స్ కూడా ఉంటాయి.

వాటర్ మెలాన్ గ్లైసిమిక్ ఇండెక్స్ 72. ప్రతీ పదార్థానికీ గ్లైసిమిక్ ఇండెక్స్ ఉంటుంది. అంటే తిన్న తర్వాత ఎంత వేగంగా గ్లూకోజ్ గా మారిపోతుందన్నది ఈ ఇండెక్స్ చెబుతుంది. జీఐ 72 అంటే మోస్తరు నుంచి అధికం అని అర్థం. మధుమేహులు జీఐ తక్కువగా ఉన్నవి తీసుకుంటే మంచిది. మరి పుచ్చకాయలో జీఐ కొంచెం ఎక్కువగా ఉన్నందున తీసుకోవచ్చా? అన్న సందేహం తప్పకుండా వస్తుంది. కాకపోతే పుచ్చకాయలో 92 శాతం నీరు, మిగిలినది ఫైబర్ అవ్వడం వల్ల, తిన్న వెంటనే అది గ్లూకోజ్ గా మారిపోదు. ఫైబర్ ఉండడం వల్ల నిదానంగానే రక్తంలోకి విడుదల అవుతుంది. అందుకని పరిమితంగా తీసుకోవడం మధుమేహులకూ మంచిదే.

# ప్రభాస్‌ను విష్ణు అలా కూడా వాడేస్తాడా..!



మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటించిన 'కన్నప్ప' జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. మంచు విష్ణు కెరీర్‌లోనే బిగ్గెస్ట్ బడ్జెట్ మూవీగా ఈ సినిమాను రూపొందించారు. ఈ సినిమాను స్వయంగా మంచు విష్ణు నిర్మించడంతో పాటు రచన సహకారం అందించాడు. తన డ్రీమ్ ప్రాజెక్ట్‌గా మంచు విష్ణు ఈ సినిమాను చెబుతూ వస్తున్నాడు. ఈ సినిమాలో మంచు విష్ణు హీరోగా నటించగా మోహన్ బాబు, ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్ లాల్, శరత్ కుమార్, కాజల్ ఇంకా ఎంతో మంది ప్రముఖ నటీనటులు గెస్ట్ అప్పియరెన్స్ ఇచ్చిన విషయం తెల్సిందే. సినిమా విడుదల తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో ప్రమోషన్స్ వేగం పెంచేందుకు సిద్ధం అయ్యారు. మొదటి నుంచి కూడా కన్నప్ప సినిమాలో ప్రభాస్ పాత్ర గురించి ఆసక్తి నెలకొన్న విషయం తెల్సిందే. కన్నప్ప సినిమా బాక్సాఫీస్ వద్ద కచ్చితంగా మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుంది అనే విశ్వాసంను మేకర్స్ వ్యక్తం చేస్తున్నారు. ప్రభాస్ ఈ సినిమాలో నటించిన కారణంగా అంచనాలు పెరుగుతూనే వచ్చాయి. ప్రభాస్ పాత్ర గురించి మంచు విష్ణు పదే పదే చెప్పడంతో ఆసక్తి మరింతగా పెరిగింది. ప్రభాస్ పాత్ర చిన్నది కాదని, చాలా పెద్దగా ఉంటుంది అని, తప్పకుండా అన్ని వర్గాల వారిని ఈ సినిమా ఆకట్టుకునే విధంగా ఉంటుంది అని, ప్రభాస్ అభిమానులకు ఈ సినిమా కచ్చితంగా నచ్చే విధంగా ఉంటుంది అనే విశ్వాసంను మంచు విష్ణు వ్యక్తం చేస్తున్నాడు. కన్నప్ప సినిమాలో మంచు విష్ణు నటించడమే చాలా పెద్ద ప్రమోషన్. అలాంటిది ప్రభాస్‌ను కన్నప్ప సినిమా ప్రమోషన్ కార్యక్రమాలకు తీసుకు రావాలని మంచు విష్ణు భావిస్తున్నాడు. సినిమాలో నటించిన వారు అంతా కూడా సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొనే విధంగా మంచు విష్ణు ప్లాన్ చేస్తున్నాడు. అందుకోసం అక్షయ్ కుమార్, మోహన్ లాల్ ఓకే చెప్పారని తెలుస్తోంది. ప్రభాస్‌ను సైతం వీలు చూసుకుని రావాలంటూ మంచు విష్ణు విజ్ఞప్తి చేస్తున్నాడట. ప్రభాస్‌కి అనువైన తేదీనే ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి విష్ణు నిర్ణయించే అవకాశాలు ఉన్నాయి. మొత్తానికి ప్రభాస్ ను ఈవెంట్‌కి తీసుకు వచ్చేందుకు గాను సాధ్యం అయినంత వరకు ప్రయత్నాలు చేస్తున్నాడు.

కన్నప్ప ట్రైలర్ లాంచన్‌ను ఇండోర్‌లో ప్లాన్ చేశాడు. అక్కడ బాలీవుడ్ స్టార్స్ సందడి చేసే అవకాశాలు ఉన్నాయి. అక్కడ నుంచి చిత్ర యూనిట్ సభ్యులు అంతా కూడా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి షిఫ్ట్ కాబోతున్నారు. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం జూన్ 17న హైదరాబాద్‌లో భారీ ఎత్తున ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించేందుకు గాను ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రభాస్‌కి అనుకూలంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ వెన్యూ ఉండాలని భావిస్తున్నారు. అందుకే ప్రభాస్ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన తర్వాత వేదికను అధికారికంగా నిర్ణయిస్తారని తెలుస్తోంది. సినిమాలో నటింపజేయడం మాత్రమే కాకుండా ప్రమోషన్‌కి కూడా ప్రభాస్‌ను వాడటం అంటే మంచు విష్ణు మామూలోడు కాదు అంటూ పలువురు కామెంట్స్ చేస్తున్నారు. నిజంగానే ప్రభాస్ కనుక కన్నప్ప ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి హాజరు అయితే సినిమా స్థాయి పెరగడం ఖాయం.


## జాన్వీ కపూర్ శైలి ఫ్యాషన్ సరిహద్దులను బద్దలు కొట్టడం కొనసాగుతుంది



## అదితి సంధ్యా శర్మ తాజా సమ్మర్ ఎడిట్ లుక్‌ను షేర్ చేసింది



# 'మజ్ను' బ్యూటీ పనైపోయినట్లేనా..?



అటు టాలెంట్ ఇటు గ్లామర్ రెండూ ఉన్న సినిమాల్లేక కొందరు తారలు సోషల్ మీడియాకే పరిమితం అవుతున్నారు. ఈ జాబితాలో అను ఇమ్మాన్యుయేల్ ఒకటి. ఈ సుందరి వెండితెరపై కనిపించి రెండేళ్లు అయిపోతుంది. అమెరికాలో పుట్టి పెరిగిన అను.. స్టార్ హీరోయిన్ అవ్వాలనే ఆశతో సప్త సాగరాలు దాటి ఇండియాకు వచ్చింది. అను ఇమ్మాన్యుయేల్ తండ్రి థంకచన్ ఇమ్మాన్యుయేల్ గతంలో పలు మలయాళ చిత్రాలు నిర్మించారు. 2011లో తండ్రి ప్రొడ్యూస్ చేసిన %-%స్వప్న సంచారి%-% మూవీతోనే అనూ చైల్డ్ ఆర్టిస్ట్‌గా వెండితెరపై అడుగు పెట్టింది. ఆ తర్వాత ఐదేళ్లకు 'యక్షన్ హీరో బిజు'తో హీరోయిన్‌గా మారింది.'మజ్ను' మూవీతో అను ఇమ్మాన్యుయేల్‌ని టాలీవుడ్ కు పరిచయం చేశాడు నాని. తొలి సినిమాతోనే అమ్మడి అందం, అభినయానికి మంచి మార్కులు పడ్డాయి. అవకాశాలు వెల్లువెత్తాయి. అలా తెలుగులో 'కిట్టు ఉన్నాడు జాగ్రత్త', 'ఆక్సిజన్', 'అజ్ఞాతవాసి', %-%నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా%-, -%శైలజారెడ్డి అల్లుడు%-% తదితర చిత్రాల్లో యాక్ట్ చేసింది. పవన్ కళ్యాణ్, అల్లు అర్జున్ వంటి టాప్ స్టార్స్ తో స్క్రీన్ షేర్ చేసుకుంది.అటు మలయాళం, తమిళ భాషల్లోనూ అడపా తడపా సినిమాలు చేసింది. కానీ కెరీర్ మొత్తంలో విజయాల కన్నా పరాజయాలే ఎక్కువగా అను పాపను పలకరించాయి. ఎంత గ్లామర్ ఉన్నా సక్సెస్ కు ఆమడ దూరంలో ఉండటం అమ్మడి కెరీర్ ను గట్టిగా దెబ్బతీసింది. టాలీవుడ్ తో పాటు కోలీవుడ్, మాలీవుడ్ కూడా అను ఇమ్మాన్యుయేల్ ను పక్కన పెట్టేశాయి. చివరిగా 2023లో తమిళ చిత్రం %-%జపాన్%-%తో పలకరించింది.ఆ తర్వాత మరే సినిమాలో ఆమె కనిపించింది లేదు. కొత్త ప్రాజెక్ట్‌లకు సంబంధించిన అప్డేట్స్ లేవు. పోని ట్రెండ్ ను ఫాలో అవుతూ ఏమైనా వెబ్ సిరీస్‌లు చేస్తుందా అంటే.. అదీ లేదు. దీంతో నటిగా అను పనైపోయినట్లే అని సినీ ప్రియులు చర్చించుకుంటున్నారు. అయితే సోషల్ మీడియాలో మాత్రం అను సూపర్ యాక్టివ్ గా ఉంటోంది. ఎప్పటికప్పుడు గ్లామరస్ ఫోటోలతో కుర్రకారు మతులు చెడగొడుతోంది. తరచూ వెకేషన్స్ కు వెళ్తూ ఫుల్‌గా చిల్ అవుతోంది.